PRAMUKHANDHRA 26th Year of Publication We carry the news and views of Telugus

26 వ సంవత్సరం

ప్రముఖాంధ్ర

₹.15

జూలై - ఆగస్టు 2020

వ్యవస్థాపకులు
శ్రీ గోటేటి శ్రీరామారావు

THE ONE AND ONLY TELUGU MAGAZINE CIRCULATED IN USA, UK, CANADA,
GERMANY, AUSTRALIA, MAURITIUS, SOUTH AFRICA, UAE, KUWAIT, SINGAPORE, MALAYSIA & ALL OVER INDIA

Budget ❖ Plan ❖ Design ❖ Arrange ❖ Manage Weddings

Shubhavivaaham

Complete Solutions for a Grand Wedding

Wedding is a Grand, Joyous and Life time occassion. While you are busy managing your loved ones and are busy with rituals, please allow trusted, experienced Wedding Planners, like us, to organize the event in the most memorable way for you.

Our services ....

- ***Wedding Planners***
- ***Catering Services***
- ***Event Organising***
- ***Video & Photography***
- ***Bride & Groom makeover***
- ***Gifting Solutions***
- ***Personalized Assistance***

&

- ***Matrimonial Services***
- ***Plan / Arrange / Manage***

#64, Thambaiah Reddi Street, West Mambalam, Chennai 600 033, Tamil Nadu, India. Tel : **+91-44-24742091**
Mob : **+91-98400 48941** ❖ **shubham.vivaaham@gmail.com** ❖ Free Registration at : **www.shubhavivaaham.com**

ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జూలై & ఆగష్టు 2020

సంపుటి : 26 **307** సంచిక : 7 & 8

మాతృదేశం, భాషా, సాంప్రదాయములను విస్మరించిన వారిని ఉపేక్షించరాదు!!

గంగ, యమున, గోదావరి, కృష్ణా వంటి జీవనదులు పారుతున్న పోతుగడ్డ మన భారతదేశం. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులనే' నినాదమిచ్చిన గురజాడ అప్పారావు మనవాడు, భరతఖండ మహాపురుషుడు. 'దేశమును ప్రేమించు, మంచి అన్నది పెంచు, వట్టి మాటలు కట్టిపెట్టు, గట్టిమేలు తలపెట్టమన్నదీ ఆ మహనీయుడే! ఇంత చక్కగా, చిక్కగా సులభగ్రాహ్యంగా, మధుర మంజులంగా చెప్పిన మరో (భాషా) కవి పుంగవుడు లేడు.

ఈ సత్యాన్ని ముస్లిము అయినప్పటికినీ, షెహనాయ్ వాద్య విద్వాంసుడు, కురువృద్ధుడైన బిస్మిల్లాఖాన్ అమెరికా వెళ్లినపుడు– "ఖాన్ గారూ పేద దేశమైన భారతదేశంలో ఏంవి ఉంటారు. ఇక్కడ అమెరికాలో ఉండండి" అనగానే – "ఉంటాను– నాకు అక్కడి పవిత్రమైన గంగా నదీ, పునీత గడ్డయైన కాశీ క్షేత్రాన్ని తీసుకుని రాగలరా–" అన్నారు. అంటూ, నా జీవితం చివరి శ్వాస వరకూ పవిత్ర గంగాతీరమూ, క్షేత్రరాజమయిన 'వారణాశి' లోనే గడిచి పోవాలనెడి కాంక్ష ఉందని వెల్లడించారు. అదీ దేశభక్తి!

ఇతర క్షోణిని లక్షలిస్తామన్ననూ పుట్టను– మరో జన్మ అంటూ ఉంటే ఆంధ్రలోనే పుడతానన్నారో పురాణకర్త. మధునాపంతులవారు 'విపుల తత్త్వము విస్తరించిన విమల తలమిది' అన్నారు రాయప్రోలు వారు. తన మదినంతా భక్తిని ప్రోవుచేసి చెప్పారు. జర్మనీ మేధావి మాక్స్ ముల్లర్, పురాణశాస్త్ర కృతి రాశి, గంగ వంటి పునీత నదుల జీవ వాహిక– ఈ మంగళ క్షోణి పైననే పుట్టాలని ఏసుప్రభువును కోరుకుంటున్నా – అన్నారా పశ్చిమ దేశీయుడు.

ఈ మట్టి, ఈ గాలి, ఈ నదీ జలాల నీరు ఎక్కడ లభిస్తుంది. మహర్షుల కవిత్వాల్లో పొదిగి, మహాయోగుల స్వరాల్లో ఒదిగిన ఈ సరళ సంగీత సౌకుమార సంగీత వీచికలు ఎక్కడ లభిస్తాయ్!

మానవుణ్ణి పునీతం చేసిన వేదాలు, ఉపనిషత్తులూ ఎక్కడ జనించాయో, ఆ నాగరిక గడ్డలోనే జన్మించాలనుకుంటున్నాను. ఆ వేద భాషా, ఆ మలయ వీచికలనే ఆస్వాదించాలనుకుంటున్నాను – అంటూ ఎందరో విదేశీ శాస్త్ర కారులు, విజ్ఞానులు కలలు కన్నారు. అన్య మతస్థులు, మతాధికారులు సహితమూ ఈ దేశ సౌభాగ్యాన్నీ, నాగరికతనూ వేనోళ్ల కొనియాడారు.

నాగరికత– అంటే సంస్కృతి కదా! సమస్త విద్యలకూ, స్వర సంగీత బద్ధమైన భాషకూ స్థావరం భారతదేశం. అట్టి భారతదేశానికి తలమానికంగా, అన్నపానీయాలనిచ్చే అన్నపూర్ణగా విలసిల్లిన దేశం మన ఆంధ్రదేశం.

ఆంధ్రదేశం త్రిలింగ క్షేత్రాల పుణ్యక్షేత్రం. తిరుమల వంటి స్వయంభువుడు వెలసిన విశ్వపూజిత క్షేత్రం ఆంధ్రదేశంలోనే ఉన్నది. సాక్షాత్తూ భగవానునిగా సకల విశ్వజనులచే కొనియాడబడుతున్న సత్యసాయీశుడు ఆంధ్రదేశంలోని పుట్టపర్తిలో ఉన్నారు. ప్రభుత్వాలు సహితమూ చేయలేని ప్రజోపయోగ పను లను చేస్తూ 'మానవుడే మాధవుడు' అన్నది సత్యం కావిస్తున్నారు. ఎన్నో పురా ణాలు ఈ గడ్డపైననే పుట్టాయ్. ఎందరో పురాణ పురుషులు ఈ గడ్డపైన జన్మించారు. ఈ గడ్డపై పుట్టినవారే యావత్ప్రపంచంలోనూ మేధావులుగా, శాస్త్రకారులుగా, చరిత్రకారులుగా నేటికీ విలసిల్లుతున్నారంటే– ఈ దేశం యొక్క మట్టీ, గాలీ, నీరు, ప్రకృతిలే కారణం.

కానీ వీరేం చేస్తున్నారు? మాతృదేశాన్ని మరుస్తున్నారు, మాతృభాషను మరుస్తున్నారు. మాతృదేశ సంబంధిత సంస్కృతీ సాంప్రదాయాలను మరుస్తు న్నారు. చివరకు తమకు జన్మనిచ్చిన తల్లితండ్రులనే మరుస్తున్నారు. ఇది సమంజస మంటారా, ఇది సబబు అంటారా?

సమస్త విద్యలకూ, విజ్ఞానానికీ, సకల శాస్త్ర పురాణాలకూ, సర్వ కళలకూ, స్థావరమైన భారతదేశాన్నీ, భారతదేశ ఆత్మయైన ఆంధ్ర దేశాన్నీ ఎవరూ మరువకండి. ఆంధ్ర భాషను సదా పెదవులపై తొణికిసలాడించండి. ఆంధ్ర సంస్కృతిని అలవరచుకోండి. ప్రపంచ దేశాలకు జ్ఞాన భిక్షను ప్రసాదించిన మన మాతృదేశాన్ని 'జయ జయ భారత జనయిత్రీ తెలుగు దివ్యధాత్రి సకల కళా సౌమిత్రీ' అంటూ నిరతమూ, అణుక్షణమూ తలపండి. అప్పుడే మీరు ధర్మ పుత్రులు, దేశ హితైషులు, ధార్మిక పుత్రులు, అనిపించుకుంటారు. ఆ రోజు కోసమే ప్రముఖాంధ్ర తపనతో ఎదురుచూస్తుంది!

బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు

(జనవరి 2008, ప్రముఖాంధ్ర)

Founder Editor : **GOTETI SRI RAMA RAO**, Editor : **GOTETI VENKATESWARA RAO**
Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com
YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-

అయోధ్యలో రామాలయానికి భూమి పూజ

పోరా నువ్వు కట్టేదేమిటి రామునికి ఆలయం
ప్రతి ఇంటిలోనా ప్రతి గుండెలోన వున్నాడు రాముడు
మాటిచ్చి తప్పని రఘుకులోత్తముడు రామాయని
ఆర్తిగా పిలిచినవచ్చి కూర్చొందు హృదయములోన! వెంకటేశ్వరా!

రామో విగ్రహవాన్ ధర్మ:

రాముడంతే ధర్మానికి ప్రతీక, అందరూ కోరుకునేది రామరాజ్యం, మన జాతిపిత మహాత్మాగాంధీ ఆశించినది, కలగన్నది రామరాజ్యమే.

రాముడు అంటే ధర్మం..
రాముడు అంటే త్యాగం..
రాముడు అంటే జ్ఞానం..
రాముడు అంటే అభయం..
రాముడు అంటే ఆచరణం..
రాముడు అంటే రక్షణం..
రాముడు అంటే వీరత్వం..
రాముడు అంటే గంభీరం..
రాముడు అంటే రాజసం..
రాముడు అంటే కారుణ్యం..
రాముడు అంటే విశ్వాసం..
రాముడు అంటే సత్యం..
రాముడు అంటే సత్యవాక్ పరిపాలనం..
రాముడు అంటే కరుణా సముద్రం..
రాముడు అంటే సింహస్వప్నం..
రాముడు అంటే మధురం..
రాముడు అంటే మధుర వచనం..
రాముడు అంటే సుందరం..
రాముడు అంటే సుందర వదనం..
రాముడు అంటే ధైర్యం..
రాముడు అంటే జయం..
రాముడు అంటే ఆనందం..
రాముడు అంటే పరమానందం..
రాముడు అంటే ఆత్మానందం..
మన రాముడి పట్టాభిషేకం

–ఇలా ఒకసారి నేను రాశా, నిజమే కదా మన దైనందిన జీవితంలో రాముడినెన్నిసార్లు తలుచుకుంటామో. ఎవరన్నా పొరపాటు మాట్లాడితే రామ రామ ఎంత మాట , అయ్యో రామ అని అనడం, దీవించేటప్పుడు శ్రీరామరక్ష వెయ్యేళ్ళు ఆయుష్షు అంటూ వుంటాం, కొన్ని కోట్ల మంది రామకోటి రాసారు, రాస్తారు, రాస్తూనే వుంటారు. అలా భారతదేశ ప్రజల గుండెల్లో కొలువైన శ్రీరామచంద్రమూర్తి జన్మస్థలమైన అయోధ్యలో 500 సంవత్సరాల సుదీర్ఘ న్యాయపోరాటం తరువాత, దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునను సరించి ఆలయ నిర్మాణ భూమి పూజ జరిగింది. కాని దీనిని జీర్ణించుకోలేని కొంతమంది ఆ తీర్పునే తప్పుబట్టడం, తీర్పుపై వివాదస్పద వ్యాఖ్యలు చెయ్యటం చాలా బాధాకరం. ఆ కార్యక్రమం జరగడం ఇష్టం లేని కొంతమంది ఇది సెక్యులర్ దేశమని ప్రధాని భూమి పూజకు వెళ్ళకూడదని, దూరదర్శన్ చానల్ ప్రసారం చెయ్యకూడదని ఏవేవో నోటికొచ్చినది కూసారు.

కాని మన ప్రధాని మోడి ఇవన్ని లెక్క చేస్తే కదా, సెక్యులర్ అంటే సరైన నిర్వచనం తెలిసినవాడాయన, అవును ఎవరి మతాన్ని వారు అనుసరిస్తూ, అన్యమతాన్ని హేళన చెయ్యకపోవడమే సెక్యూలరిజం. చక్కగా గోచి పోసిన పట్టు పంచె, పైగా సాష్టాంగ నమస్కారం చూడడానికే ముచ్చటేసింది. కాని కొంతమందికి



ఫొటో ఆఫ్ ద డే
అయోధ్య రామయ్య చెంత సాష్టాంగ నమస్కారం చేసిన ప్రధాని మోదీ

కన్ను కుట్టింది. చక్కగా 200 మందితో బాగా జరిగిన కార్యక్రమం, 2022 కి నిర్మాణం పూర్తి చెయ్యాలని అంచనా, జరగటానికి ఆస్కారముంది ఎందుకంటే ఉత్తరప్రదేశ్‌లో మరో సమర్ధవంతుడైన ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్. మళ్ళీ 2022 లో మోడి, యోగి ఆదిత్యనాథ్ పక్కపక్కనే నిలబడి కుంభాభిషేకం చెయ్యాలని ఆశ, అభిలాష. జై శ్రీరాం.

ఈ అద్భుతమైన ఆనంద సమయంలో... రామ జన్మభూమి... ఇవ్వాళ మన సొంతమవడానికి కారణమైన ఒక మహానుభావుణ్ణి స్మరించుకోవడం మరిచి పోయాం... ఆయన తెలుగువాడైనందున గర్విద్దాం.

ఆయన ఎవరో కాదు మన పుల్లారెడ్డి స్వీట్స్ పుల్లారెడ్డి గారు.

ఆ రోజుల్లో కోర్టులో కేసు వాదించడానికి రోజుకు లక్షల్లో ఖర్చు వస్తున్నందున...

ఢిల్లీ VHP కార్యాలయంలో ఆర్థిక సంకటం ఏర్పడింది.

కోశాధికారిగా ఉన్న పుల్లారెడ్డి గారి దగ్గరికి అశోక్ సింగల్ గారు వచ్చారు.

అప్పటికి ఇరవైఐదు లక్షలు సమీకరించాలి.

లక్షల రూపాయలు సంగ్రహించడం అప్పటికప్పుడు కష్టంగా ఉన్న సమయం. బాధపడుతూ హైదరాబాద్ వచ్చారు.

పుల్లారెడ్డి గారి ఇంట్లో కూర్చొని మాట్లాడుతుండగా....

ఇంట్లోకి వెళ్లి వచ్చి చేతిలో రెండు లక్షల రూపాయలు అశోక్ జీ చేతిలో పెట్టి...

సాయంత్రానికి మరో పది లక్షలు ఆ తర్వాత మిగతావి సమకూర్చుదాము అంటూ...

రామజన్మభూమి కేసు మనకు విజయం చేకూరే వరకు వాదించ వలసిందే దాని కొరకు పోరాడవలసినదే... ఎక్కడికైనా... ఎంత దూరమైనా, ఎన్ని త్యాగాలకైనా వెరవకుండా ముందుకు వెళ్దాం...

కేసు విషయంలో అంతరాయం కలగకూడదు అంటూ భరోసా ఇవ్వడమే కాక.

ఎర్రమంజిల్లో ఉన్న తన ఇంటి ముందుకు తీసుకువచ్చి అశోక్ జి చేతులు పట్టుకొని ...

నేను బతికుండగా... కోశాధికారిగా ఉండగా కేసుకు సంబంధించిన ధనం తక్కువ కానివ్వను.

"అవసరమైతే ఈ ఇల్లు అమ్మి వేద్దాం ...ఆమె లక్షల రూపాయల విలువచేసే నగలు అమ్మి వేద్దాం... అంటూ భార్య నారాయణమ్మ గారితో సహా అశోక్ జీ చేతులు పట్టుకుని ప్రార్థించాడు".

అశోక్ సింఘాల్ కన్నీటి పర్యంతమై... ఆనందాశ్రువులు కనుకొనుకులలో సుడులు తిరుగుతుండగా....

నీవంటి కుమారులు జన్మించినందుననే భారతమాత శిరస్సు ఉన్నతంగా నిలిచి ఉంది.అపజయం అన్నదే లేదు...

ఎప్పుడు తల వంచవలసిన అవసరం రాదు అంటూ...

భారతమాత ప్రియ పుత్రుని ఆలింగనం చేసుకున్నారు .

ఆలింగనం చేసుకుని పుల్లా రెడ్డి గారి భుజాన్ని ఆనందపు అశ్రువులతో తడిపేసారు కీర్తిశేషులు అశోక్ సింగల్ జి.

ఇటువంటి ఎందరో త్యాగధనుల యొక్క కృషి...

బలిదానులైన వారి ఆత్మార్పణం ...

తమ రక్తాన్ని చెమటగా మార్చిన అనేకమంది అవిజ్ఞాతులైన హిందూధర్మ రక్షకులైన వారి త్యాగ ఫలమే ..రామజన్మభూమి ఆందోళన, దాని విజయం వాళ్లందరి స్మృతులకు అంకితం. ●

ప్రముఖాంధ్ర అభిమానులకు ఆహ్వానం, అభ్యర్థన!

ప్రముఖాంధ్ర గత 26 సంవత్సరాలుగా నిరాటంకంగా వస్తూనే వుంది. ఎందరో అభిమానులు ఏ పరిమాణంలో సహాయం అందించాలని ఫోన్లు చేస్తున్నారు? 'వేలు'గా ఇవ్వ అవకాశం లేని అభిమానులున్నామంటున్నారు.

అలాటి మహోదయులకు, మహా హృదయులకూ పరిమితి లేదు, పరిధి లేదు. మీ శక్తికి తగినట్లు, మీ మనసుకు తోచినట్లు సహాయ సహకారము లందచేయండి! ప్రతా ఒక్క నీటిబొట్టూ కూడితేనే ప్రవాహమవుతుందీ, జీవనదీ అవుతూంది. చేరిన ప్రతీ నీటిబొట్టునూ దాచుకొని సాగరం తిరిగి మేఘమై, మేఘం వర్షమై చినుకు చినుకుగా భువినెలా సస్యశ్యామల కోమలం చేస్తూ పంటలను పండిస్తూందో – మేమూ అలానే మీ ప్రతీ 'రూక'నూ ప్రముఖాంధ్రుల భాషా సేవకే వినియోగిస్తాం. 'ప్రముఖాంధ్ర'ను పంట పొలంగా చేసి, తెలుగు అక్షర విత్తులను పండిస్తాం. ఇదే మా వినతి! ఇదే మా అభ్యర్థన. ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం. పోస్టు ద్వారా ఉత్తరాలు వ్రాసి ఉన్న డబ్బులను కూడా హరింపచేయలేం. గ్రహించండి.

రూ. 251, 1001, 2001, 5001, 10,001, 25,001, 50,001 మీ ఇష్టం ఎంతైనా

ప్రముఖాంధ్ర

64, తంబయ్యరెడ్డి వీధి, వెస్ట్‌మాంబళం, చెన్నై – 33. మొబైల్ : 98400 48941

Beautiful City - Beautiful Hotel

DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన

"అజంతా"

వక్కపొడి

రవికుమార్ అండ్ కంపెని – చెన్నై

ఇలవైకుంఠంగా భాసిల్లుతున్న అహోబిలానికి, శఠగోప యతీంద్రులకు సంబంధించిన కొన్ని కథలను చెప్పకుందాము.

అహోబిల మఠ చరిత్ర

అహోబిళే శ్రీ నృసింహ: ప్రేషమంత్రం స్వయంథథౌ
యోగిరూపేణ యస్యస్మై శఠగోపాయ మంగళం.

సాక్షాత్ నృసింహుని వద్దనే సన్యాసాన్ని స్వీకరించిన ఆదివణ్ శఠగోపయతి గాడాంథకారంలో మునిగిన భక్తులకు జ్ఞానజ్యోతిని వెలిగించి, భవసాగరాన్ని దాటడానికి తానొక నావగా నిలిచినవారు. తరతమ బేధము లేకుండ సకల మానవకోటికి వైష్ణవాన్ని అనుగ్రహించిన శిష్యసులభుడు ఈయన. ఈ సంఘటన 1398లో జరిగిన ఒక అపూర్వకరమైన చరిత్ర.

శ్రీనివాసాచార్యులకు అప్పుడు 20 ఏళ్ళు. కాంచీపురంల, వారికి విద్యాభ్యాసం అప్పుడే ముగిసింది. అప్పుడు శ్రీ అహోబిల లక్ష్మి నరసింహస్వామివారు ఆయనకు స్వప్నమందు సాక్షాత్కరించి, అహోబిలానికి రమ్మని ఆదేశించారు. వెంటనే తన గురువువైన ఘటికశతం అమ్మాళ్ (వరదవైష్ణవాచార్యులు) కు తన స్వప్న సందేశాన్ని తెలియజేసి, ఆయన ఆజ్ఞతో, కాలినడకన అహోబిల క్షేత్రానికి బయలుదేరారు.

శ్రీనివాసాచార్యులు అహోబిలం చేరుకోవడం:

అప్పట్లో ఎగువ అహోబిలాన్ని చేరుకోవడం ఒక్క దైవానికి తప్ప, మనుషులకు అసాధ్యమని, అంతకుముందు 'తిరుమంగై ఆళ్వారు' తమ రచనల్లో రాసి ఉన్నారు. కిడంబి శ్రీనివాసాచార్యులు కొండలు, గుట్టలు దాటుకుంటూ, అహోబిలం చేరుకునే సమయానికి, స్వామివారి ఆజ్ఞతో స్థానిక రాజైన 'ముకుందార్యుడు' కూడా అక్కడకు చేరుకుని, శ్రీనివాసాచార్యులను రాజలాంఛనాలతో ఆహ్వానించారు.

భవనాశి తీరములో స్నానమాచరించి, శ్రీనివాసాచార్యులు ధ్యాన నిమగ్నుడై నృసింహ స్వామిని ప్రార్థించగా, నృసింహస్వామి యతి రూపంలో వచ్చి శ్రీనివాసాచార్యులకు ప్రేష మంత్రమును ఉపదేశించి, త్రిదండ కమండములొసగి, సన్యాసాన్ని అనుగ్రహించి, "శఠగోప" అను దాస్యనామమిచ్చి, శిష్యులకు పంచ సంస్కారముచేయు శంఖ చక్ర ముద్రికలను ప్రసాదించి – "నీచేత నీ అనంతర పీఠాధిపతులు చేత, సంస్కారము పొందు వారికి సాక్షాత్ నృసింహుడే అనుగ్రహించినట్లుగా, యధావిధి వైష్ణవ సంస్కృతులైనట్లు భావింపబడతారు" అని ఆశీర్వదించారు. ఈ సంఘటన దిగువ అహోబిలంలోని రంగ మంటపంలో శిల్పాలుగా చెక్కబడి ఉంది.

"నా ఉత్సవ విగ్రహం ఒకటి తీసుకుని, ఇంటింటికీ వెళ్లి, యాత్రలు చేస్తూ, ఆసక్తిగల భక్తులకు కులమతాలకు అతీతంగా వైష్ణవ దీక్షను ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అష్టాక్షర, ద్వయ, చరమ శ్లోకాలను అనుగ్రహించు" అని స్వామివారు శఠగోప యతీంద్రులను ఆదేశించి అదృశ్యమయ్యారు.

నవ నారసింహ మూర్తులలో ఏ మూర్తిని తనతో యాత్రకు తీసుకుని వెళ్ళాలో తెలియని ఆ యతీంద్రులు, కరములను చాచి స్వామివారినే ప్రార్థిస్తూ, అలా ధ్యానమగ్నులై ఉండిపోయారు. ఆయన భక్తికి సంతోషించిన మాలోల నృసింహ ఉత్సవమూర్తి, ఎగురుతూ వచ్చి, చాచిన యతి చేతులలో వాలింది. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన రాజు ముకుందార్యుడు, యతీంద్రులకు శిష్యుడిగా మారడమే కాకుండా, ఆ ప్రాంతంలో ఉన్న ఆలయాలు అన్నింటినీ అహోబిల మఠం వారికి దానం చేసి, స్వామివారి నిత్య కైంకర్యానికి, సేవలకు కావలసినవన్నీ అమర్చాడు. శఠగోప యతీంద్రులతో యాత్రకు తానూ స్వయంగా బయలుదేరాడు.

మాలోల నృసింహ విగ్రహం చరిత్ర:

అహోబిలానికి 16 కి.మీ. దూరములో, కాకతీయ చక్రవర్తి అయిన ప్రతాపరుద్ర మహారాజు వారికి ఒక ఆశ్చర్యమయిన సంఘటన జరిగింది. ప్రతాపరుద్ర మహారాజు



వారు శ్రీశైలం నుంచి తిరుగు ప్రయాణము చేస్తూ, రుద్రవరం నందు, మంత్రి సామంత సేనాధిపతి పురోహిత సమేతంగా బసచేసాడు. ఈ రాజు పరమశివ భక్తుడు. ప్రతిరోజు ప్రతాపరుద్రరాజు ఒక స్వర్ణ లింగాన్ని కంసాలితో తయారుచేయించి, పూజించి దానిని బ్రాహ్మణులకు దానము చేసేవాడు. రాజు నిత్యపూజలు కోసం స్నానమాచరించి, పూజకు వచ్చు సమయానికి కంసాలి పరుగున వచ్చి– "నేను ఎన్నిమార్లు ప్రయత్నించినను శివలింగం రాకుండా నృసింహాకృతి ఏర్పడుతోంది," అని చెప్పాడు. రాజు ఆశ్చర్యచకితుడై, అదేమిటో చూస్తానన్నాడు. రాజుగారి ముందు కంసాలి తిరిగి పోత పోయగా, మళ్ళీ నృసింహ రూపమే వచ్చింది.

ఆ రాజు చేసేది లేక ఆ రోజు ఉపవాసముండి, ధ్యాన నిమగ్నుడై ఉండి పోయాడు. అపుడు అహోబిల నరసింహస్వామి స్వప్నమునందు సాక్షాత్కరించి – "ఇదంతా నృసింహ క్షేత్రము. నా మహిమ చేతనే ఇలా జరిగింది కావున చింతింపకు, ఎగువ అహోబిలములోని నా సన్నిధికి రమ్మని" ఆజ్ఞాపించారు. రాజు అహోబిలాన్ని దర్శించి, ఆ విగ్రహాన్ని అక్కడ ఉన్న యతీంద్రులకే ఇచ్చేసారు. ఈ మాలోల నృసింహ మూర్తిని నిశితంగా గమనిస్తే, స్వామివారు పాదుకలు ధరించి, యాత్రకు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

శఠగోప యతీంద్రులకు "ఆదివణ్" అన్న బిరుదు ఎలా వచ్చిందంటే...

నమ్మాళ్వారు నివసించిన పవిత్ర స్థలమైన ఆళ్వార్ తిరునగరికి బయలుదేరారు యతీంద్రుల వారు. కాని, అప్పట్లో ఉన్న శైవ–వైష్ణవ విభేదాల వలన యతీంద్రుల వారు అక్కడికి చేరే సరికి, నమ్మాళ్వారు ఆలయం శివాలయంగా మారి ఉండడం, అక్కడి నమ్మాళ్వారు విగ్రహం స్థానంలో శివలింగం ఉండడం, చూస్తారు. బాధతో నమ్మాళ్వారు రాసిన పదికాలను చదువుతూ ఉండగా, నమ్మాళ్వారు ఆయనకు దివ్యదృష్టిలో కనిపించి, తన విగ్రహం పక్కనే ఉన్న నదిలో ఉందని, దాన్ని వెలికితీసి, తిరిగి ప్రతిష్ఠించాలని ఆజ్ఞాపిస్తారు. యతీంద్రుల వారు నది ఒడ్డుకు వెళ్తుండగా, ఆయన వర్చస్సు చూసి ముగ్ధుడైన పాండ్య రాజు, ఆయనను అనుసరిస్తాడు. నదీ తీరంలో యతీంద్రుల వారు, చేతులు చాచి, నమ్మాళ్వారును భక్తితో ప్రార్థించగా... మాలోల నృసింహ స్వామి విగ్రహం ఎలాగైతే ఎగురుకుంటూ వచ్చి ఆయన చేతుల్లో వాలిందో, సరిగ్గా అలాగే నమ్మాళ్వారు విగ్రహం కూడా నదీగర్భంలోంచి వెలికి వచ్చి, చాచిన ఆయన చేతుల్లో వాలుతుంది. ఇదంతా ప్రత్యక్షంగా చూసిన శైవుడైన పాండ్య రాజు, తక్షణమే వైష్ణవాన్ని స్వీకరించి, శివాలయం స్థానంలో తిరిగి నమ్మాళ్వారు ఆలయాన్ని కట్టించి, వైభవంగా ప్రతిష్ఠ చేయిస్తారు. అప్పుడు నమ్మాళ్వారు యతీంద్రుల వారికి 'ఆది' (తొలి) 'వణ్ (శక్తివంతమైన) శఠగోప (నమ్మాళ్వారు స్వీయ నామం) గురువుగా బిరుదును ప్రదానం చేస్తారు. అహోబిల మఠానికి తొలి గురువూ శఠగోప యతీంద్రులే!




వీరికే పరమహంస పరివ్రాజకాచార్య, వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, ఉభయ వేదాంతాచార్య, సర్వ తంత్ర స్వతంత్ర వంటి బిరుదులూ ఉన్నాయి. ఎన్నో అద్భుతాలతో కూడుకున్నది ఈ యతీంద్రుల చరిత్ర. అంతేకాదు, అన్నమయ్యకు వైష్ణవ దీక్షను ఇచ్చింది కూడా వీరేనని చెబుతారు. అన్నమయ్య వీరి సన్నిధిలోనే అనేక సంవత్సరాలు నివసించి అహోబిల క్షేత్రాన్ని, తీర్థాన్ని, ఆలయాన్ని, మహిమలను, కొనియాడుతూ ఎన్నో కీర్తనలను రచించాడు. జీవితంలో ఒక్కసారైనా అహోబిలం దర్శించగలగడం పరమ అదృష్టం!

ఎంతోమంది పరమ భాగవతులు సిద్ధి పొందిన పావన క్షేత్రమిది. అంతేకాదు, ఇప్పటికీ ఎంతోమంది మునులు, యక్షులు, గంధర్వులు, కిన్నెరలు, దేవతలు... స్వామివారి సేవకై, ఆరాధనకై ఇక్కడే అదృశ్య రూపంలో ఉన్నారు. ఈ క్షేత్రాన్ని దర్శిస్తే తీరని కోరికా, సమస్యా ఏదీ ఉండదు. వీలయితే ఒక్కసారైనా వెళ్ళండి.

– భావరాజు పద్మిని

తెలుగు సినిమా రచనకు వన్నెగూర్చిన పింగళి నాగేంద్రరావు!

తెలుగు టాకీ సినిమాలు పుట్టిన తరువాత, గొంతెత్తి పాడకలిగే నాటక నటులను తీసుకుని, సినిమాలను నిర్మించడం ప్రారంభించారు. పేరొందిన నాటకాల్ను సినిమాలుగా రూపొందించడం జరుగుతూ వచ్చింది. కవులు కన్నా, నటీనటులకే పేరు రావడం జరిగిందే తప్ప, రచయిత ఎవరనే సంగతిని ఎవరూ పట్టించుకోలేదు. వాహినీ, విజయా సంస్థలు నిర్మాణ రంగంలోనికి దిగిన నాటినుంచీ, కవుల కలానికున్న పదును బహిర్గతమయింది. సముద్రాల రాఘవాచార్య, పింగళి నాగేంద్రరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, మల్లాది రామకృష్ణశాస్త్రి, ఆత్రేయ వంటి కవులు సినిమాకు సాహితీ గౌరవాన్ని సంతరించి, పెంపుచేసి పెట్టారు. సినిమా పాటల్ని, మాటల్ని చిన్నచూపు చూస్తున్న రోజుల్లో పింగళివారు సినిమా రంగంలో అడుగిడడం జరిగింది. అందరి కవుల రచనా ఒక ఎత్తయితే పింగళి వారి రచన ఒక ఎత్తు. వారి బాణీ ఎలమావి చిగురువంటిది. వసంతంలోని కోయిల కూసినట్టు ఆ పదాలు జనపదాల్లో చెరగని ముద్రలుగా ముద్రింపబడ్డాయి.

1) నిజం చెప్పమంటారా అబద్ధం చెప్పమంటారా, 2) సాహసం చేయరా డింగరీ, 3) సదాజపా సంజీవి సిద్ధం శాయరా, 4) తప్పు తప్పు రాణీగారి తమ్ముణ్ణి, 5) ఎందుకే అంత కోపం బుల్‌బుల్, 6) గురుగురూ, 7) అస్మదీయులు తస్మదీయులు, 8) హై హై నాయకా, 9) గిడిగిడి, 10) అహ నా పెళ్ళంట ఓహో నా పెళ్ళంట, 11) ఔనంటే కాదనిలే, కాదంటే ఔననిలే, 12) ఆడవాళ్ళ మాటలకు అర్థాలు వేరులే, 13) గుండక్కో, 14) బుల్లోడో, బుల్లెమ్మో – ఇలా ఇలా ఎన్నో ఊతపదాల్ను ఊరించే పదాలుగా చేసిన ఘనత శ్రీ పింగళి వారికే దక్కింది.



పింగళి నాగేంద్రరావు 1901 డిసెంబర్ 19న మచిలీపట్నంలోని ఓ పండిత వంశంలో జన్మించారు. ఆయన విద్యాభ్యాసం కూడా బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాలలోనే జరిగింది. రైల్వేశాఖలో కొంతకాలం ఉద్యోగధర్మాన్ని నిర్వహించి, కవిత్వంపై గల అభిరుచితో బందరు చేరి దేశభక్తి గేయాలు వ్రాయడంలో రచనా రంగానికి అంకురార్పణ చేశారు. 'శారద' పత్రికలో పనిచేస్తూ, ముట్నూరి కృష్ణారావు గారి పరిచయ భాగ్యంతో 'కృష్ణా పత్రిక'లో కూడా పనిచేశారు. ఆయన దృష్టి నాటకరంగంపై మరలింది. మేవాడ పతనం, పాషాణి, జేబున్నిసా, నారాజు, ఒకే కుటుంబం, వింధ్యారాణి నాటకాలను రచించారు. ఆయన నాటకాల్లోని 'వింధ్యా రాణి' నాటకం డి.వి.సుబ్బారావు గారి నటనంతో ప్రాచుర్యంలోనికి వచ్చింది. అదే నాటకాన్ని చలనచిత్రంగా చిత్రీకరించడంతో ఆయన పాదం చలనచిత్రసీమలో సుస్థిరమైంది. అయితే ఆయన సినిమారంగంలో కాలిడిన ముహూర్తం దుర్ముహూర్తమో ఏమో, తిరిగి కొన్నాళ్ళు బందరు వెళ్ళిపోవడం జరిగింది. అయితే శ్రీ కమలాకర కామేశ్వరరావు గారి మిత్రత్వం వల్ల దర్శక బ్రహ్మ కె.వి. రెడ్డిగారితో పరిచయడం కావడం, పింగళి, కె.వి.రెడ్డి, కస్తూరి శివరావు కాంబినేషన్‌లో 'గుణ సుందరి కథ' చిత్రం నిర్మాణం జరిగి, 1949లో విడుదలై సూపర్‌హిట్ కావడంతో, 1951 పాతాళభైరవి, 1957లో శ్రీ కృష్ణార్జున యుద్ధం చిత్రాలు పింగళి కలం చిందుల విజయానికి ప్రత్యేక ప్రత్యక్ష నిదర్శనాలు.

సంభాషణం రచనలో పింగళిది విచిత్రమైన శైలి. అది మరొకరు అనుకరించలేని విధంగా ఉంటుంది. హాస్య, కరుణరస, శోకరస సమన్వితంగా ఉంటుంది. జానపద, పౌరాణిక, సాంఘిక, చారిత్రికాది రచనలను, విభిన్న రీతుల్లో మలచి చెప్పడంలో ఆయన్ను మించినవారు లేరు అనేది అతిశయోక్తి కాదు. హాస్యం పండించడంలో ఆయనకుగల అపూర్వనైపుణ్యం పెళ్ళిచేసి చూడు, మిస్సమ్మ, గుండమ్మకథ, అప్పుచేసి పప్పుకూడు వంటి సాంఘిక చిత్రాల్లోనేగాకుండా, గుణసుందరికథ, చంద్రహారం, పాతాళభైరవి, జగదేకవీరుని కథ, భాగ్యచక్రం వంటి పౌరాణిక చిత్రాల్లోనూ, మాయాబజార్, శ్రీకృష్ణవిజయం వంటి పౌరాణిక చిత్రాల్లోనూ, మహాకవి కాళిదాసు, మహామంత్రి తిమ్మరుసు వంటి పౌరాణిక చిత్రాల్లోనూ, మహాకవి కాళిదాసు, మహామంత్రి తిమ్మరుసు వంటి చారిత్రక చిత్రాల్లోనూ కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. పింగళి ఉపయోగించిన మాటల్లో – 'సాహసం చేయరా డింగరీ' సదాజపా – సంజీవి సిద్ధం చేయరా, ఎందుకే అంత కోపం బుల్‌బుల్, తప్పు తప్పు రాణీగారి తమ్ముణ్ణి, అసమదీయులు, తసమదీయులు, హై, హై నాయకా, గిడిగిడి, నిజం చెప్పమంటారా' అనేవి యిప్పటికీ జనంలోని రక్తంలో లీనమై ఉన్నాయ్.

ఇహ పాటల్లో – 'ఎంత ఘాటు ప్రేమయో' అని ప్రయోగించిన 'అస్మదీయులు – తస్మదీయులు' పదజాలం పలు విమర్శలకు గురియైనప్పటికీనీ, ఘాటైన ప్రేమ పదజాలంగా ప్రేమ నిఘంటువుల్లో నిలిచిపోయింది. 'కలవరమాయె మదిలో, ప్రేమకోసమై వలలో పడెనే పాపం పసివాడు, పెళ్ళి చేసి చూపిస్తా – పెళ్ళి పెద్దలనిస్తాం, కోలు కోలోయన్న కోలో నా సామి, మౌనముగా నీ మనసు పాడినా వేణుగానము వింటినే, లేచింది నిద్రలేచింది మహిళాలోకం, ఎంత హాయి ఈ రేయి ఎంత మధురమీహాయి, నీవేనా నను పిలచినది, నీవేనా నను తలచినది, సుందరి నీ అంత దివ్యస్వరూపం ఎందెందు వెదకిన లేదు కదా, ఐనదేదో ఐనది, జలాకాలాటలలో, నీకోసమే నే జీవించునదీ, లాహిరి లాహిరి లాహిరియో, మనసు పరిమళించెనే తనువు పరవశించెనే, అలిగిన వేళనే చూడాలి, పగలే వెన్నెలకాయగా లాటి మకుటాలతోనే కాదు – ఒకరికి ఖేదం, మరొకరికి మోదం సలకము తెలిసిన నీకు వినోదం, విరహము కూడా సుఖమే కదా, పిడికిలి మించని హృదయంలో కడలిని మించిన ఆశలు దాచెను అన్న వేదాంతపరమైన, వైరాగ్యవంతమైన భావాలను పొదిగిన పింగళి నాగేంద్రరావు తనకంటూ ఒక చరిత్రనే కాదు ఒక శకాన్ని సృష్టించుకుని 1971వ సం॥ము మే 6వ తేదీన కీర్తిని మిగిల్చి వెళ్ళిపోయారు.

ఈ రోజుల్లోని వారిలా ఆయన ప్రచారం కోసం పాటు పడివుంటే ప్రతీ పత్రికల్లోనూ, ప్రతి గోడపైన ఆయనకు ప్రచారం జరిగివుండేది. ఏనాడూ ఆయన ప్రచారం కోసం ప్రాకులాడలేదు. ఎవరైనా సభలో ఓ పూలదండ వేసి ఇంటికి తీసుకువెళ్ళమంటే – ఎందుకయ్యా ఇంట్లో ఎవరున్నారని, నేను బ్రహ్మచారిననేవారు – మళ్ళీ నవ్వుతూ – నాకు 30 మంది పుత్రులూ, పుత్రికలూ ఉన్నారనేవారు. అంటే వారి భావంతో వారు రచన చేసిన చలనచిత్రాలనే అర్థం స్ఫురించేది. ఆయన రచించిన చిత్రాలకు జాతీయ స్థాయిలో రాష్ట్రపతి బహుమతులొచ్చాయి.

మాటల్ను వ్రాయడంలోను, పాటల్లో పదాలను కూర్చడంలోను పింగళి ప్రత్యేకమైన పంథానునుసరించేవారు, నిరక్షరాస్యులకు సహితమూ ఆయన పద ప్రయోగంలోని భావం రసస్ఫూర్తినిచ్చేది. పాత్రలకు పెట్టిన పేర్లు కూడా రిపేర్లు కాని పేర్లుగా అమరేవి. రేలంగి, లంకా సత్యం గార్లకు హారమతి – కాలమతియనీ, కస్తూరి శివరావుకు అచ్చగాడనీ, ఎన్టీరామారావుకు తోటరాముడనీ పేర్లు కూర్చారు. అప్పట్నుంచే ఎన్టీఆర్‌కు చలన చిత్రాల్లో రాముడు పేర్లు ప్రారంభమయ్యాయి. పాతాళభైరవి చిత్రంలో రేలంగికి ధూమకేతుయనీ, పద్మనాభానికి సదాజపుడనీ, ఎస్వీ రంగారావుకు నేపాళ మాంత్రికుడనీ – యిలా యిలా ఆయన కూర్చిన పాత్రల నామధేయాలు చెప్పాలంటే ఒక బృహద్గ్రంథమే అవుతుంది.

పింగళి నాగేంద్రరావు లోని అజ్ఞాత కవినీ, రచనా శక్తినీ గుర్తించి, వెలికి రాబట్టిన మరో మహామేధావి చక్రపాణి, ఆయన్ను సంపూర్ణంగా తన 'విజయా' సంస్థ చిత్రాల్లో ఉపయోగించుకున్నారు. సినిమాకు మాటలూ, పాటలూ రాయతగ్గ దిగ్గజంలాంటి కవిగా పింగళి నాగేంద్రరావును తెలుగు చిత్ర జగత్తుకు ధృవతారగా విభ్రాజిల్లేట్టు చేశారు. ఈ నాడెందరో కవులు చలనచిత్ర రంగానికి వస్తున్నప్పటికీనీ, పింగళి నాగేంద్రరావు ప్రావీణ్యాన్ని మరపింపచేసే వారు రాలేదంటే అతిశయోక్తి కాదు. ఆ మహామహుణ్ణి స్మరిస్తూ ప్రముఖాంధ్ర శ్రద్ధాంజలి ఘటిస్తుంది. ●

ఆంధ్రదేశం అన్నపూర్ణ

Annam Bahu Kurvitha Tatvratam, Tasmaat Yayaa. Kayaacha Vidyaa Baha vannam Prapunnu Yaat

We should produce abundent food, let that be the vow, we should there fore produce abundent food by what evermeans possible. – అంటే మనం అధిక ఆహారోత్పత్తి కావించాలనెడి ప్రగాఢ ప్రతిన బూనాలి. ఆలాటి వజ్ర సంకల్పముతోనే అధికంగా పంటలను పండించి, 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే వేదోక్తికి అర్థం కల్పించగల్గుతాం. తైత్తరీయోపనిషత్తు ఇదే ప్రబోధిస్తుంది.

వేదోపనిషత్తుల సూచనలను శిరోధార్యం చేసుకుని, మన వాళ్లు మన దేశాన్ని వ్యవసాయిక దేశంగా, సుసంపన్నంగా తయారుచేశారు. 'అన్నపూర్ణ'గా తీర్చి దిద్దారు. రెక్కలోడ్చి పనిచేయడం తప్పితే రాజకీయాలు వాళ్లకు తెలియవు. కులమత వర్గవిబేధాలు వారికి లేవు.

కడుపు నిండిన జీవితాలతో, కళాసాహిత్య పోషణా దేవాలయోద్ధరణ, విగ్రహారాధన వంటి వెన్నో నిగ్రహంతో చేశారు. సుభిక్షవంతమైన దేశం, సస్య శ్యామలవంతంగా శోభిల్లింది. తాము కడుపారాతిని, ఆర్తులకు యింత అన్నం పెట్టడాన్ని పరమార్థంగా తెలుగువారు భావించేవారు. అందుకే ఆనాటి ఆంధ్ర దేశంలో భోజన హోటల్స్ ఎక్కువగా ఉన్న దాఖలాలు లేవు. విరివిగా అన్న ధర్మసత్రములే ఉంటూండేవి. బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు ఎన్నో అన్న సత్రములను ఆంధ్ర దేశంలో నెలకొల్పారు. ఇలా నెలకొల్పిన వారిలో వైశ్యులే ఎక్కువయని కూడా తెలుస్తూంది.

ఆంధ్రదేశంలోని వైశ్యులు దానధర్మాలను చేయడంలో అగ్రగణ్యులు. వారి వ్యాపారలాభాల్లోని కొంత భాగాన్ని ధర్మానికే కేటాయించేవారు. ఆరోజుల్లో ధర్మం నాలుగు పాదాలా నడిచింది కాబట్టే, ఆంధ్రదేశాన్ని ఎక్కువగా విధ్వంసశక్తులు బాధించలేదు.

పరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని పూజిస్తూ, ఆహారోత్పత్తిలో అన్ని వర్గాలవారూ సంఘటితంగా కృషి చేయడం వల్లనే ఆంధ్రదేశం అన్నపూర్ణ యనే పేరును తెచ్చుకున్నది. మరల మనకలాటి బంగారు యుగం రావాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం. ●

జై ఆంధ్ర
తెనుగు పాట

తేనెలూరించు నోట
తేట తెనుగు మాట
తీపిదనాల మూట

గోదావరీ కృష్ణ
పెన్న తుంగభద్రలు
ఎన్నగా తెనుగు జాతి
జీవ భద్రలు –

ఏడుకొండల
కోనేటి రాయుడు
ఎల్లరెల్లరును బ్రోచు
పావన పాపహరుడు

ఏబదియారు అక్షరాల
ఆంధ్రభాష అచ్చంపు
సొంపులగని – యని –
ఆంగ్లేయులె ముచ్చటించిరి

అహహో ఆంధ్రుడా
జయహో అంటూ పాడవోయ్
జయధ్వానాల మధ్య
జై ఆంధ్ర యంచు.

– గోటేటి శ్రీరామారావు



నాన్నకు ప్రేమతో ......

(చదివినతోడనే మీతో పంచుకోవాలనిపించింది, ప్రఖ్యాత తమిళ రచయిత సుజాత(అసలు పేరు రంగరాజన్) చెన్నైకొచ్చిన కొత్తలో ఒక పత్రిక ఆఫీసులో పని చేస్తూ ఆయన నాన్నగారితో ఏర్పడిన ఒక సంఘటనను ఓ పత్రికలో రాశారు, చదివాక దానిని మీతో పంచుకోవాలనిపించింది)

ఆయన మాటలలోనే "అప్పట్లో నేను చెన్నైలో ఉద్యోగం చేస్తూ వుండేవాడిని, ప్రతి నెలా జీతం సరిపోవటం లేదంటూ అబద్ధం చెపుతూ నాన్నకు ఇంటికి ఉత్తరం రాసి డబ్బులు తెప్పించుకుంటూ వుండేవాడిని. ఇప్పటిలాగ అప్పట్లో నెట్ బ్యాకింగ్లు, గూగుల్ పేలు లేవుగా, నాన్న డబ్బులు మనియార్డర్ మూలంగానే పంపించేవారు. ఆ మనియర్డర్ ఫారం మీద ఓ నాలుగు ముక్కలు ఇంగిలీషులో టైపు చేయించి పంపుతూ వుండేవారు, ఆయనకు ఇంగిలీషు భాషలో మంచి పట్టు వుండేది, నేను డబ్బు అడిగిన వెంటనే ఒకటి రెండు రోజులలో నాకు మనియార్డర్‌లో డబ్బు వచ్చేది , ఒక్కొకసారి జీతం కన్నా మనియార్డర్ ముందు వచ్చేది.

ఆ మనియార్డర్లో ప్రతీసారి మై డియర్ సన్ అంటూ ప్రారంభించేవారు. అలా ఒకసారి మనియార్డర్ వచ్చినపుడు అందులో టైపయిన పదం చూసి అదిరిపోయాను. ఆ ఫారంలో మై డియర్ సిన్ అని టైప్ అయ్యి ఉంది, సిన్ అంటే పాపమని కదా, నా ప్రియమైన పాపమా అని చూడడంతో మనసుకు బాధ కలిగింది, నాన్న అలా అనరని నాకు తెలుసు, అయినా మనియార్డర్ తీసుకోకుండా తిరిగి పంపించేసాను. నాన్న మనియార్డర్ డబ్బు తిరిగి రావటంతో ఆఫీసుకి ఫోన్ చేశారు.

ఎందుకయ్యా డబ్బు తిరిగి పంపించేశావు అని అడిగారు.నాన్నతో ఎప్పుడు ఏవి దాచను, మనసులో వున్నది మాట్లాడేస్తాను, నాన్నా మీరు మనియార్డర్లో మై డియర్ సిన్ అని వుంది, కాస్త బాధ కలిగింది అందుకే తిరిగి పంపించేశానన్నాను. నాన్న నవ్వారు ఆ నవ్వులో బాధ, నిట్టూర్పు వినిపించింది, అవతలివైపు ఫోన్ పెట్టేసిన శబ్దం వినపడింది. అప్పుడు నేను పనిచేస్తున్నది ఇండియన్ ఎక్స్ ప్రెస్ గ్రూప్ లోని తమిళన్ ఎక్స్ ప్రెస్ పత్రికలో.

మరుసటి రోజు ఉదయం నేను ఆఫీసులో వుండగా సెక్యూరిటి నుండి ఇంటర్ కాం లో నాకు పిలుపు వచ్చింది, మీ నాన్నగారు ఇక్కడ వెయిట్ చేస్తున్నారు రండి అణే పిలుపు. రెందవ అంతస్థు నుండి ఉరుకులు పరుగులుగా క్రిందకు పరిగెత్తుకుంటూ వెళ్ళాను. అక్కడ సోఫాలో నాన్న కూర్చుని వున్నారు, చాలా కంగారుగా నాన్నా ఏవిటి మీరిలా అర్జెంటుగా అని అడిగా, నాన్న ఆప్యాయంగా నా తల నిమురుతూ "బాబు నిన్ను (సిన్, పాపి అని అనుకోగలనా, అనుకుంటానా, నువ్వు నా ఆస్థి, నువ్వు మా రాజువి, బంగారువి, ఆ టైపిస్ట్ సన్ అని టైప్ చెయ్యటానికి అచ్చుతప్పుగా సిన్ అని పొరపాటున టైప్ చేశాడు. నేను అది గమనించకుండా పంపించెయ్యడం నా పొరపాటు, ఇదే జరిగింది. ఈ విషయానికి నువ్వు బాధ పడ్డావు, మనియార్డర్ తిప్పి పంపించేశావు, నీకీ విషయాన్ని చెప్పి డబ్బులకు ఏవి ఇబ్బంది పడతావోనని నిన్న రాత్రి బయలుదేరి ఇలా వచ్చానన్నారు. తన్నుకొస్తున్న దుఖాన్ని ఆపుకుని ఏవేవో సంబంధం లేని విషయాలను మాట్లాడాను. ఆలోచిస్తే పిల్లలు కన్నవారికి సిన్నులే అనిపించింది.

నాన్నలు మనకు వరాలు, మన పాలిట దేవుళ్ళు
తల్లికి నిరూపించు కడవరకు ప్రేమగా వుంటానని
తండ్రికి నిరూపించండి కడవరకు మీ పేరుని కాపాడుతానని
భార్యకు నిరూపించండి కడవరకు నా ప్రేమ నీకు మాత్రమేనని
సహోదరుడికి నిరూపించండి కడవరకు నీకు బాసటగా నిలుస్తానని
సహోదరికి నిరూపించండి కడవరకు నీకు చేసే ఏలాంచనాలు నాకు బరువు కాదని
కొడుకుకి నిరూపించండి ఈ ప్రపంచమే ఎదురొచ్చినా నేను నీతోనేనని
కూతురికి నిరూపించండి చివరి వరకు నీ కంటిలో ఒక చుక్క నీటిని కూడా రానివ్వనని
ఇంకెవ్వరికి నువ్వేమి నిరూపించనవసరం లేదు
ఓడిపోతే విజయం దక్కుతుందా
అయితే అమ్మ దగ్గిర ఓడిపో, ప్రేమ పెరుగుతుంది
నాన్న దగ్గిర ఓడిపో విజ్ఞానం పెరుగుతుంది
భార్య దగ్గిర ఓడిపో సంతోషం రెట్టింపవుతుంది
పిల్లల దగ్గిర ఓడిపో ప్రేమ రెట్టింపవుతుంది
అయినవారితో ఓడిపో బంధం బలపడుతుంది
స్నేహితునితో ఓడిపో స్నేహం వృధి చెందుతుంది
కాబట్టి ఓడిపో, ఓడిపోతే విజయం నిన్ను వరిస్తుంది.
ప్రేమిస్తూ పెరగండి
ప్రేమతో గెలవండి
ప్రేమిస్తూ జీవిస్తూ జీవించండి

(సుజాతా రాసిన ఈ వ్యాసాన్ని చదివిన వెంటనే మీతో పంచుకోవాలని పించింది, నాకు ఇలాంటి అనుభవాలు మా నాన్నతో చాలా వున్నాయి, అవి మీతో కొంత కొంతగా పంచుకుంటా, ఈ వ్యాసం రాస్తూ వుంటే అప్రయత్నంగా వచ్చిన దుఃఖాన్ని ఆపుకోలేకపోయాను).

రచయిత రంగరాజన్ "సుజాతా" అయిన కథ

సుజాత రంగరాజన్ గురించి చెప్పిన ఓ నాలుగు మాటలు.....

తమిళంలో సుప్రసిద్ధ రచయిత అయిన ఎస్. రంగరాజన్ వృత్తిపరంగా శాస్త్రవేత్త. మన దేశంలో మొట్టమొదటగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ ఈయన పర్యవేక్షణలోనే రూపొందింది. మద్రాస్ ఎంఐటీలో రంగరాజన్, డాక్టర్ ఎపిజె అబ్దుల్ చదువుకున్నారు. వీరిద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉండేది.

మొదట్లో రంగరాజన్ ఎస్. రంగరాజన్ పేరుతోనే కథలు రాసేవారు. అయితే అప్పటికే కుముదం అనే వారపత్రికలోనూ ఒకరు ఎస్. రంగరాజన్ పేరుతోనే రచనలు చేస్తున్నారు. దాంతో శాస్త్రవేత్త రంగరాజన్ తన భార్యపేరైన సుజాతను కలంపేరుగా పెట్టుకుని రాయడం ప్రారంభించారు.

రంగరాజన్ గారి మరణానంతరం ఆయన స్మృత్యర్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని కలంపేరు విషయాన్ని ప్రస్తావించారు. అలాగే

ఆమె చెప్పిన మరికొన్ని విషయాలు చూడగలరు.....

ఆయన రాసిన ఓ కథ " సుజాతా "అనే పేరుతో అచ్చయిన తర్వాత దాన్ని తన భార్యకు చూపించారు. ఆమె అచ్చులో తన పేరు చూసి ఎంతో సంతోషించారు కానీ ఆమె తన భర్త కథలు అంత ఇష్టంగా చదివేవారు కాదు. పైగా ఆమె మహిళలు రాసే కథలనే ఎక్కువగా చదివేవారు.

రంగరాజన్ గారికి పుస్తకాలే ప్రపంచం. ఎప్పుడూ పుస్తకాలు చదువుతుండేవారు. లేదా ఏదో ఒకటి రాస్తుండటం ఆయన అలవాటు. కంప్యూటర్, టెక్నాలజీ గురించి తమిళంలో మొట్టమొదటగా ఎక్కువ వ్యాసాలు, కథలూ రాసిందీ ఆయనే. పుస్తకాలు చేతిలో ఉన్నప్పుడు మరేవీ పట్టించుకునేవారు కాదు.

'స్త్రీలను వర్ణిస్తూ అనేక కవితలు రాయడమైతే రాశారు కానీ వారికోసం షాపింగ్ చేయడం తెలీదు. తన భార్యకు ఏది కొంటే బాగుంటుంది అనేది అస్సలు తెలీదు. ఉద్యోగరీత్యా ఆయన బెంగుళూరులో ఉండేవారు. ఓమారు ఆయన ఏదో పని మీద డిల్లీ వెళ్ళారు. బెంగుళూరులో చలి ఎక్కువ ఉండేది. కనుక డిల్లి నుంచి వస్తున్నప్పుడు ఓ స్వెట్టర్ కొనుక్కు రమ్మన్నారు ఆమె. ఆయన అలాగే అని, ఓ పచ్చటి రంగు స్వెట్టర్ తీసుకొచ్చి ఇచ్చారు. ఆ రంగు నచ్చని ఆమె ఇంటికి దగ్గర్లోనే ఓ ఎగ్జిబిషన్ కి ఇచ్చేశారు. ఆ ఎగ్జిబిషన్ కే ఈయన ఓ రెండు రోజుల తర్వాత వెళ్ళగా అక్కడ తాను డిల్లీలో కొన్నలాంటి స్వెట్టర్ కనిపించింది. ఇదెక్కడిది అని అడగ్గా "మీ భార్యే ఇచ్చారండి" అని ఆ ఎగ్జిబిషన్ వాళ్ళు చెప్పారట. అయితే ఆ విషయమై ఇంటికొచ్చి గొడవేమీ పెట్టుకోలేదు. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ నలభై ఏళ్ళపైనే సాగిన తమ వైవాహిక బంధంలో తానెప్పుడూ వాదించడం వంటివి చేయలేదన్నారు. ఎందుకంటే వాదించినా జరగబోయేదేమీ లేనప్పుడు గొడవపడి కుటుంబవాతావరణాన్ని చెడగొట్టుకోవాలనుకుని ఆమె అన్నింటికీ సర్దుకుపోయేవారట.

పిల్లల చదువు సంధ్యలు గానీ ఇంటి వ్యవహారాలు కానీ అన్నీ ఆమె చూసుకునేవారు. ఆమె ఏం చేసినా అభ్యంతరం చెప్పేవారుకాదు.

ఓమారు ఓ బడా ధనికుడు ఇంటికొచ్చి వీరుంటున్న ఇంటికి దగ్గర్లోనే ఓ పెద్ద ఇల్లు కొనిస్తానన్నారు ఎంతో అభిమానంతో. అయితే రంగరాజన్ తనకున్న ఈ ఇల్లే చాలని సున్నితంగా తిరస్కరించారు. ఆ ధనికుడు వెళ్ళిపోయిన తర్వాత ఆమె ఆయన కొనిపెడతానంటే ఎందుకొద్దన్నారండి అంటే ఆయన "ఆయన కొనిస్తారు. బాగానే ఉంటుంది. రేపటి నుంచి ఆయనకు నేను బానిసగా బతకాలి. అలా నన్ను ఉండమంటావా చెప్పు" అని అడిగేసరికి ఆమె అలాగైతే వద్దులెండి అన్నారు.

అలాగే ఓమారు ఓ యువతి ఆయన వద్దకు వచ్చి ఓ సినిమా నటుడిని పెళ్ళి చేసుకోవాలనుందని, ఆ నటుడితో మాట్లాడి ఒప్పించి తనకు పెళ్ళి చేయించమని కోరింది. అయితే ఆయన సినిమా వేరు, జీవితం వేరు అని విడమరిచి చెప్పి బుద్ధిగా చదువుకుని జీవితాన్ని తీర్చిదిద్దుకో అని ఆమె మనసు మార్చి పంపించేసారు.

బైపాస్ ఆపరేషన్ చేయించుకున్న కొంతకాలానికే ఆయన కన్నుమూశారు. మరో రెండు రోజుల్లో పోతాననగా ఆయన భార్యతో "ఇక తానుంటాననే నమ్మకం లేదు" అని చెప్పినప్పుడు ఆమె కన్నీరుమున్నీరయ్యారు. ఆయన వెళ్ళిపోవడం అంతా శూన్యంలా ఉందని, భర్తకన్నా ఓ బిడ్డను కోల్పోయినంత బాధ కలిగిందని భార్య సుజాత చెప్పి కంట తడిపెట్టారు.

– యామిజాల జగదీశ్

కర్ణుని పేరు కర్ణపేయము!

కర్ణుని పేరు కర్ణపేయము. ఆహా ఏఁవి తెలుగుకవుల పదచాతుర్యం, పద మోహరింపు, భావముల గుణింపుల్లో ఎంత ప్రతిభాశీలురో కదా!

పద్యము తెలుగువారికి ప్రాణము. కవులు తమ ఘంటములతో, కలములతో శ్లోకాలనూ, కావ్యములనూ శ్రవణ పేయం కావించారు. మధ్యయుగ కవుల్లో గుఱ్ఱం జాషువా గారి పేరును విననివారుండరు. వారు తమ పదజాలముకు సొంపులను గూర్చి శబ్దార్థ చతురత నింపెడివారు. ప్రాచీన, నవీన కథా వస్తువులతో ఎన్నో కవితలను కూర్చిన కవిశ్రేష్టుడు. ఆయన ఎక్కువగా కావ్యములనే వ్రాశారు. నవయుగ కవి చక్రవర్తిగా భాసిల్లినారు. వారి 'కర్ణుడు'లోని యీ పద్యమే చూడండి.

వీరాగ్రేసర! నీవు పాండవ బలాబ్ధిన్ మందరం బట్టుదో
స్సారంబార మథించి, యంచిత యస్సారంబు లోకంబునన్
బారం జల్లిన సద్దనుద్ధరఁడ, నెవ్వండీడురా? నీకుఁగ
ర్ణా రాజన్యులకెల్ల నీచరితమన్నన్ గర్ణ పేయం బగున్!

అన్నారు రసరంజిత పదసంచితమైన పద్యంలో

ఏమయ్యా కర్ణా – నీవు పాండవ సేనాసాగరాన్ని నీ భుజబలం కొండగా చేసుకుని మథిస్తున్నావే, నీ ధైర్యసాహసాలు అమోఘమయ్యా – నీ సత్కీర్తిని సమస్త లోకమునకూ వ్యాపింపచేస్తున్నావ్. నీవు మేటి విలుకాడవు, నీకు నీవే సాటి, నీ ధాటికి దీటు ఎవరునూ లేరు. నీ చరిత్రము పరమ పవిత్రమేకాదు, కర్ణపేయమైనదయ్యా – అంటూ స్తుతించారు జాషువాగారు. ఆయన భావాల సరళి 'గుర్రం' వలె పరిగిడుతుందనుటకు పై పద్యమే ఉదాహరణం!

ఓ తెలుగువారూ – తెలుగు నేర్చుకోండి! ఇలాటి పద్యాల్లోని అందాన్ని చవిచూడండి!

ఇద్దరు మహానటులు కలిసి నటించిన తమిళ చిత్రం

జంటగా నటించడం అనేది కేవలం ఓ మగ ఓ ఆడా కలిసి నటించడాన్ని మాత్రమే చెప్పుకోవడం కాదు. ఇద్దరు ప్రముఖ హీరోలు కలిసి నటించడాన్నికూడా జంటగా నటించడాన్ని కూడా ప్రముఖంగా చెప్పుకోవచ్చు. తమిళ సినిమా జగత్తులో ఒక్కో దశలో అగ్రకథానాయకులు జంటగా నటించి విజయకేతనాన్ని ఎగురవేసిన సంఘటనలున్నాయి. చిన్నప్ప, కిట్టప్ప తదితర నటులు కలిసి నటించడం మొదలుకుని ఈనాటి "అజిత్ – విజయ్"ల వరకూ ఇద్దరు అగ్రహీరోలు కలిసి నటించిన చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తూనే ఉన్నాయి. అటువంటి హీరోల మధ్య దీర్ఘకాలంపాటు నువ్వా నేనా అన్నట్లుగా తమిళ సినీ రంగంలో నటించి అనేక రికార్డులు నమోదు చేసినవారు ఎంజీఆర్, శివాజీ గణేశన్.

ఈ ఇద్దరు మహానటులకు ఉన్న పేరుప్రఖ్యాతులు దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెలిసిన అంశమే. ఈ ఇద్దరి సినిమాలనూ ప్రజలు ఆదరించారు.

ఎంజిఆర్ రాజకీయాలలో సొంతంగా ఆల్ ఇండియా అన్నా ద్రావిడ కళగం అనే పార్టీని ప్రారంభించి ప్రజల మద్దతుతో తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారుకూడా. మరోవైపు శివాజీ తుదిశ్వాస వరకూ నటిస్తూ వచ్చారు.

ఎవరైనా ఎవరికైనా సాయం చేస్తే "ఇతనేమన్నా ఎంజియారా" అని తీసిపారేసేవారు.

అలాగే ఎవరైనా ఆవేశంతో నటిస్తే "ఇతనేమన్నా శివాజీయా అలా నటించడానికి" అని అనడం కద్దు.

వీరి తర్వాతి తరంలో కమల్ హాసన్, రజనీకాంత్ తమకంటూ ఓ ప్రత్యేక స్థానాలు సంపాదించారు. రజనీ అయితే తొలిసారి కమల్ హాసన్ సినిమాలో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యారు. వీరిద్దరు మంచి మిత్రులుకూడా. అలాగే విజయాలూ సాధించారు.

ఎంజిఆర్ – శివాజీ విషయానికొస్తే వీరిద్దరూ కలిసి ఒకే ఒక్క చిత్రంలో నటించారు. ఆ తర్వాత ఎవరి దారి వారిదే అన్నట్లు విడివిడిగానే నటించారు. వీరిద్దరూ కలిసి నటించిన ఏకైక చిత్రం పేరు "కూండుక్కిళి." అంటే తెలుగులో పంజరంలో పక్షి అని అర్థం.

ఆర్ ఆర్ పిక్చర్స్ పతాకంపై టి ఆర్ రామన్నా దర్శకత్వంలో ఎంజిఆర్, ఎఎన్ఆర్ కలిసి నటించిన చిత్రమే కూండుక్కిళి.

ఈ చిత్రంలో సరోజ కూడా నటించారు. శివాజీ జీవా పాత్రలో నటించారు. ఆ పాత్రతోనే కథ మొదలవుతుంది. ఆత్మహత్య చేసుకోవడానికి ఓ తాడు దొరికినప్పటికీ శివాజీ రైలు శబ్దం వినిపించడంతోనే పట్టాలపై తల పెట్టి పడుకుంటాడు.

అప్పుడు రైలు సమీపిస్తున్న సమయంలో ఎంజిఆర్ వచ్చి శివాజీని కాపాడుతాడు. ఎంజిఆర్ తంగరాజ్ పాత్రలో నటించాడు. ఆ క్షణంలోనే ఇద్దరూ మిత్రులవుతారు.

అనేక మలుపులు తిరిగిన క్రమంలో ఓ దశలో శివాజీని వెతుక్కుంటూ ఎంజిఆర్ భార్య వస్తుంది. ఇద్దరి మధ్య వాగ్వివాదం జరుగుతుంది.

మరోవైపు ఎంజిఆర్ జైలు నుంచి విడుదల అవుతారు. అతనికి నిజాలన్నీ తెలుస్తాయి. ఓనాడు తాను ఏ రైలుపట్టాలపై చనిపోవాలని అనుకుంటాడో శివాజీ ఆ సమయంలో ఎంజిఆర్ వచ్చి అతనిని కాపాడిన విషయం తెలిసిందేగా. ఇప్పుడు శివాజీ అదే పట్టాలపై ఎంజిఆర్ ని ఎత్తి విసిరేస్తాడు. పిడిగుద్దులు గుద్దుతాడు.

ఇంతలో అక్కడికి సొక్కి అనే స్త్రీ వచ్చి జరిగిన నిజాలన్నింటినీ చెప్తుంది. అది విన్న ఎంజిఆర్ శివాజీని క్షమిస్తాడు. ఇద్దరూ మళ్ళీ కలుస్తారు. ఎంజిఆర్ తన కుటుంబాన్ని కలుస్తాడు. తమ మధ్య రాజీ కుదిర్చిన సొక్కి అనే మహిళ చేయి పట్టుకుని గాల్లో ఓ చేయి తిప్పుతూ శివాజీ నడిచి వెళ్ళగా శుభంకార్డు పడుతుంది.

టైటిల్స్ లో ఎంజి రామచందర్, శివాజీ గణేశన్ అని ఇద్దరి పేర్లూ ఒకే సారి చూపిస్తారు. స్క్రీన్ ప్లే, కథ, మాటలు విందన్ అనే అతను సమకూర్చగా తంజై రామయ్య దాస్, షరీఫ్, మరుదకాసి పాటలు రాశారు. ఈ చిత్రంలో మొత్తం పన్నెండు పాటలున్నాయి. టి.ఆర్ రామన్నా దర్శకత్వం వహించారు. సినిమాలో ఎక్కువ శాతం శివాజీ కనిపిస్తే జెయిలుకి వెళ్ళిన ఎంజిఆర్ మళ్ళీ సినిమా ముగిసే సమయంలో కనిపిస్తాడు.

ఈ చిత్రం 1954 ఆగస్టు 26 వ తేదీన విడుదలైంది. సినిమా విడుదలైన రోజో లేక తర్వాతో ఎంజిఆర్, శివాజీ అభిమానుల మధ్య ఘర్షణలు తలెత్తాయి. సినిమా విడుదలైన సినిమా థియేటర్లో గొడవ తారస్థాయికి చేరింది. దాంతో సినిమా ప్రదర్శనను మధ్యలోనే ఆపేశారు. సినిమా రీల్ ని తగులబెట్టారంటూ అనేక వదంతులు పుట్టుకొచ్చాయి. కానీ ఇదే సమయంలో వచ్చిన చిత్రాలు, 1960, 70, 80 దశకాల వరకూ కొత్త ప్రింటుతో అనేక సినిమాలు మళ్ళీ ప్రదర్శనకు వచ్చాయి కానీవీరిద్దదరూ కలిసి నటించిన కూండుక్కిళి సినిమా మాత్రం మిస్సయింది.

ఏదైతేనేం మక్కళ్ తిలగం ఎంజిఆర్, నడిగర్ తిలగం శివాజీ కలిసి నటించిన ఏకైక చిత్రంగా కూండుక్కిళి చరిత్రపుటలకెక్కడం విశేషం.

– యామిజాల జగదీశ్

దీపావళి జరుపని ఊరు!

ఏ పండుగా, పబ్బమునైనా మానుకుంటారు కానీ, దీపావళి పండుగను మానుకునే వారుండరు. అన్ని పండుగల్లోకీ అట్టహాసంగా జరుపుకొనే పండుగ దీపావళి. ఉన్నా లేకపోయినా, బాణసంచా కోసం డబ్బుల్ని చేర్చుకుంటారు, దుస్తులు కుట్టడం కోసం ముందుగానే దర్జీకి బట్టలు కొని యిస్తారు. రకరకాల తీపి ఫలహారాలను తయారించుకోవడంలో సమాయత్తమవుతారు. తమిళులైతే కొత్త అల్లుడూ, అల్లుడి కుటుంబీకుల్ని తల (తొలి) దీపావళికి పిలవడానికి సమాయత్తమవుతారు. ఇవన్నీ డబ్బు ఉన్నప్పటికినీ, లేనప్పటికినీ యుద్ధ ప్రాతిపదికపై – దీపావళి అడ్వాన్సుయనీ, బోనస్ యనీ పనిచేసేవారికి యిస్తారు. అంటే అట్టహాసానికీ, ఆడంబర వినోదాలకీ సంబంధించిన ఒకే ఒక పండుగ దీపావళి.

అయితే ఈ పండుగను కాదన్న ఊరు ఒకే ఒకటి దేశంలో ఉంది. అదే కొత్తంగూడి గ్రామం. ఆ గ్రామంలో ఏ ఒక్కరూ గత కొన్ని సంవత్సరాలుగా దీపావళీ పండుగను చేసుకోవడం లేదు. ఆనాడు ఆ ఫూరివారు తల స్నానాలను చేయడం గానీ, కొత్త బట్టలను వేసుకోవడంగానీ, తీపివంటకాలను చేసుకోవడంగానీ, బాణసంచాల్ను కాల్చడం కానీ ఏఏవీ చేయరు.

తెలుగు పురాతన గ్రంథాలను అతిభద్రంగా భద్రపరిచి ఉంచిన సరస్వతీ గ్రంథాలయం ఉన్న తంజావూరు పట్టణం సమీపంలో తిరువారూర్ మెయిన్ రోడ్డుకు అతిసమీపంలోనే ఈ కుగ్రామం ఉంది. కష్టపడి, చెమటలోడ్చి సంపాదించిన డబ్బును నిముషాల్లో మసియైపోయే టపాకాయలను ఖర్చుపెట్టడం వృధా అంటారక్కడి పెద్ద మనుషులు. అన్ని పిండివంటలు చేసుకుని తిని, అజీర్తికి గురికావడం వృధా అంటారు. మరికొందరు దీపావళి వచ్చేసరికి టైలర్స్ గుడ్డలు కుట్టే రేటును పెంచేస్తారనీ అది కూడా వృధా ఖర్చు యనీ అంటాడు మరో పెద్దమనిషి. ఇలా వీరందరూ అనడం వెనుక ఓ పెద్ద కథ కూడా ఉంది. అందువల్లే ఆ ఊరువారికీ వైరాగ్య వైఖరి వచ్చిందట.

కొన్ని సంవత్సరాల క్రితం ఈ గ్రామం ఒక భయంకరమైన తుఫానుకు గురియైంది. పంట పొలాలన్నీ సర్వనాశనమయ్యాను. చెట్లు నేలమట్టమయ్యాయి. బీదా బిక్కీ గృహాలన్నీ కూలిపోయాయి. గ్రామ ప్రజలు నిరాశ్రయులై వీధిని పడ్డారు. ఆరోజు దీపావళి. ఊరివారందర్నీ నిరాశ్రయుల్ని చేసి నిశీధిలో ముంచిన తిమిరావళి. తమనంత శోకావళిలో ముంచిన దీపావళి పట్ల విముఖతను ప్రదర్శించారు. స్మశానవైరాగ్యస్థితిని చూచి చిత్త భ్రమకు లోనయ్యారు. ఏది ఏమైనప్పటికినీ, తమనంతగా తుడిచిపెట్టి, వీధిపాల్జేసిన దీపావళిని జరుపుకోరాదనెడి కఠోర నిర్ణయానికి వచ్చారు. ఆ నిర్ణయాన్ని ఊరి పెద్దలు శాసనంగా రూపొందించారు. చాటుమాటున చేసుకొనే వారిని శిక్షించారు. అయితే వారు వైభవోపేతంగా సంక్రాంతి పండుగను చేసుకొంటారు. ఆ గ్రామపు మారియమ్మన్ గుడికి వెళ్లి పూజలు చేస్తారు. పిండి వంటలు వండి నైవేద్యం పెడతారు. కారణం పంటలు పండి, చేతికి దాన్యం, ధనం నిండుగా వస్తుందనీ, గృహాలంకరణం కూడా చేసుకుంటారు. కొత్త అల్లుడూ, పెళ్లయిన కూతుళ్లను ఆహ్వానించి సంబరం అంబరమందేట్టు చేసుకుంటున్నారు. ప్రక్క గ్రామాల వాళ్లు దీపావళి సంబరాల్లో ఉన్నప్పటికినీ ఆ ఫూరు ఆబాలగోపాలం పట్టించుకోవడం లేదంటే ఆశ్చర్యంగా లేదూ? ●

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.

Phones : 28152387, 28154653

The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation

జగతికి మూలపురుషులం మనం!

భాషా రాష్ట్రాల స్థాపనా పురుషులం మనం!!

ప్రపంచంలోని ఏ దేశాల చరిత్ర చూచినప్పటికినీ దశాబ్దాలూ, శతాబ్దాలుగానూ కనిపిస్తుంది. క్రీస్తు చరిత్ర రెండు సహస్రాబ్దాలనే చేరుకుంటుంది. కానీ భారతదేశ చరిత్ర కలియుగారంభం నుంచీ అయిదువేల సంవత్సరాలకు పూర్వం నుంచీ కనిపిస్తున్నది. వేదమాత దివ్యాశీస్సుల కారణంగా ప్రతీ జలనిధీ క్షీరనిధియూ, భారతావనిని సస్యశ్యామల ఫలవంతంగా తీర్చిదిద్దింది కాబట్టే మనుజ సంతతి నలుబది కోట్ల నుంచీ వంద కోట్ల వరకూ పెరిగి, ఇంకా పెరుగుదలకు ఉపాధిని కల్పిస్తున్నది.

అన్యదేశీయులెంతో మంది భారతదేశ సంపదను జూచి ముగ్ధులై, కృద్ధులై దోచగలిగినంతవఱకూ దోచగలిగారు. దాచుకోవడం చాతకాని భారతీయులు వారిని అహరహమూ ఆపుదల లేకుండా దోచుకోనిచ్చారు, ధనమాన సంపదలతో బాటు వేదవిజ్ఞానాన్ని కూడా వారు దోచుకున్నారు. వేదమాత అనుగ్రహంతో భారత విజ్ఞానం, శాస్త్రమూ ఇంకా నిక్షిప్తమై, గురుశిష్యపరంపరాగమనంతో గోపాదుగుల్లోని క్షీరముల్లా ప్రవహింపచేస్తునే వుంది: గడ్డి పెట్టేవారికి బలాహారంగా క్షీరమునివ్వడమే తప్ప, తిరిగి వారికి గడ్డిగాదముల్ను పెట్టడం తెలియదు. అందువల్లనే భారతదేశం, భారతీయులూ దోపిడీలకు గురయ్యారు. ఇంకా అవుతున్నారు.

ప్రజలమధ్య అవగాహనకు అవసరమయ్యేది భాషయనీ, అది మాతృభాష అయితే అధిక జనులు లబ్ధిపడతారనీ, సాంప్రదాయాన్నీ, సాహిత్యాన్నీ పెంపు చేసుకోవచ్చనీ కూడా భారతదేశంలోని తెలుగువారే కావడం ఎంతో గర్వించదగిన విషయం. తెలుగువారు ఆదర్శమూర్తులనీ, జీవాత్మగుణప్రధానులనీ, ఆధ్యాత్మిక చింతనాపరులైన శీలవంతులనీ, సౌశీల్యురనీ పేరెన్నికగన్న విషయం అన్యప్రాంతీయులకూ, అన్యదేశీయులకూ ఇప్పుడిప్పుడే తెలుస్తున్నది. శాస్త్రాభ్యున్నతి చెందుతున్న ప్రపంచ దేశాల్లోని అన్ని రంగాల్లోనూ తెలుగువారు ఉండడం ప్రముఖాంధ్రను పరవశింపచేస్తున్నది. అటువంటి వారిని ప్రముఖాంధ్ర ఎరిగినంతవరకూ ప్రచురిస్తూనే ఉంది; ప్రస్తుతిస్తూనే ఉంది. తెలియని వారినిగూర్చి తెలుపవలసినదిగా ఇతర సోదర్లుని అభ్యర్థిస్తున్నది. ●

ఘంటసాల గారి దేశ భక్తి

ఘంటసాల వెంకటేశ్వర రావు గారు 1936లో విజయనగరం వెళ్లి విజయనగరం మహారాజా వారి సంగీత కళాశాలలో శాస్త్రీయ (గాత్ర) సంగీతాన్ని అభ్యసించి 1942లో డిప్లమాను పొందారు. 1942 ఆగస్టు లోస్వాతంత్ర్య పోరాటం (క్విట్ ఇండియా ఉద్యమం) లో పాల్గొన్నారు. తన గాన మాధుర్యంతో దేశ భక్తి గీతాలు పాడి జనాలని స్వాతంత్ర్య సమరం వైపు ఉత్తేజితుల్ని చేసారు. ఉద్యమం లో రైలు పట్టాలు తొలగించడానికి పాల్పడిన ఉద్యమకారులలో వీరు ఒకరు. దీనికి ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వం ఘంటసాల గారిని 18 నెలలు కారాగారంలో నిర్బంధించారు. తొలుత కైకలురులో బంధీ గావించబడి పిమ్మట బళ్ళారిలోని అల్లిపూర్ జైలు లో వీరు శిక్ష ని అనుభవించారు. ఈ సమయంలోనే ఘంటసాల గారికి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు అయిన శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, పొట్టి శ్రీరాములు, టంగుటూరి ప్రకాశం పంతులు, బులుసు సాంబమూర్తి, ఎర్నేని సుబ్రహ్మణ్యం తదితరులతో పరిచయంఏర్పడింది. ఇక్కడ ఒక విషయం ప్రస్తావించాలి. మహాత్మా గాంధీ గారి పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో ఆనాడు అసంఖ్యాకంగా యువకులు, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు పాల్గొనడం జరిగింది. దేశంలోని కారాగాలన్ని పూర్తిగా నిండిపోయాయి. జనాలు ఉప్పెనలా వచ్చి పడటంతో బ్రిటీష్ ప్రభుత్వానికి ఏమి చేయాలో అంతుతోచని పరిస్థితి ఏర్పడింది. ఉద్యమంలో తీవ్రంగా ప్రజలని ప్రభావితం చేసిన ప్రముఖులయిన నాయకులని మాత్రం దూర ప్రాంతాలకు తరలించి వారిని దీర్ఘ కాలం చెరసాలలలో బంధించారు. మిగతా వారిని కొన్ని రోజులు మాత్రం చెరసాలలో వుంచి వెంటనే విడుదల చేసేవారు. కాబట్టి ఘంటసాల గారిని 18 నెలలు కారాగారంలో వుంచారంటే అది కఠిన శిక్ష గా చెప్పవచ్చు. ప్రజలని ఉద్యమంలోకి ప్రేరేపించి వీరు పాడిన ఆరు దేశ భక్తి గీతాలకు గాను 18 నెలలు (అనగా ఒక గీతానికి మూడు నెలల చొప్పున శిక్ష) శిక్ష విధించారనిపత్రికలలో వచ్చిన వార్తల ద్వారా తెలుస్తోంది. కానీ దురదృష్ట వశాత్తు మనకి వీరు పాడిన ఆ ఆరు దేశ భక్తి గీతాల వివరాలు (అందులో ఒకగీతం వందేమాతరం నిస్సందేహంగా అయివుంటుంది) ప్రస్తుతం లభ్యం కావటం లేదు. కారాగారంలో వున్నప్పుడు తరుచూ దేశభక్తి గీతాలు పాడటం, సంగీతం క్లాసులు, భజన గోష్టులు నిర్వహించటం చేయటంతో చుట్టూ వున్న మిగతా ఉద్యమకారులని రెచ్చగొడుతున్నారనే నెపంతో కారాగార సిబ్బంది ఘంటసాల గారికి అప్పుడప్పుడు లాఠీ దెబ్బలు వేసేవారని తెలుస్తోంది.

ఘంటసాల స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నేపథ్యం విశ్లేషిస్తే, ఆయన ఒక యువకుడిగా (అప్పుడు వారి వయస్సు దాదాపు 20 ఏళ్లు) ఆవేశంలో ఈ ఉద్యమం లోకి వచ్చారని మనకి బోధపడుతుంది. ఉద్యమకారులలో కొంతమంది తదనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. కానీ ఘంటసాల గారు జైలు నుంచి విడుదల అయ్యాక సంగీత కచేరీలు చేస్తూ, నాటకాలలో వేషాలు వేస్తూ కొంత కాలానికి మద్రాసు వెళ్లి 1944లో తెలుగు చలనచిత్ర రంగంలో నేపధ్య గాయకుడిగా అడుగిడి అచిరకాలం లోనే దక్షిణ భారత చలన చిత్ర రంగంలో సుప్రసిద్ధ నేపధ్య గాయకుడిగా సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. కారాగృహ వాసం లో వీరికి మోపర్రు దాసు గారి మైత్రి లభించింది. వారివద్ద ఘంటసాల హరికథ చెప్పే మెలకువలు నేర్చుకున్నారు. జైలు జీవితం ఘంటసాల గారికి కర్తవ్య దీక్ష, స్థిర సంకల్పం, నియమబద్ధమైన జీవితం నేర్పాయి. తదనంతరం ఘంటసాల గారు చలన చిత్ర రంగం లో నేపధ్య గాయకుడిగా ఒడిదుడుకులని ఎదుర్కొని అజరామరమైన కీర్తి గడించడానికి అవి పునదిరాళ్ళు గా నిలిచాయని చెప్పవచ్చు.

"స్వాతంత్ర్యం మా జన్మ హక్కనీ .." పాటని తోలేటి గారు రాయగా ఘంటసాల స్వరపరచి ఆగస్టు 1948 లో (స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి) రికార్డ్ విడుదల చేసారు. 1962 లో చైనా దురాక్రమణ సమయంలో ఘంటసాల గారు లీల, సుశీల, మాధవపెద్ది సత్యం, జే. వీ. రాఘవులుగార్లతో కలిసి పాడిన "వినరా భారత వీరకుమారా విజయం మనదేరా ... దేశ రక్షణకు నడుం కట్టరా – బుర్రకథ" చాలా ప్రాచుర్యం పొందింది. 1965 లో భారత పాకిస్తాన్ యుద్ధం సమయంలో, తదనంతరం తుఫాన్ బాధితుల సహాయార్థం, పోలీసు కుటుంబ సంక్షేమ నిధి కోసం పలు కార్యక్రమాలలో సుప్రసిద్ధ తెలుగు చలనచిత్ర నటులు శ్రీ. యెన్. టీ. రామారావు గారితో జతగా కలిసి (రామారావు గారు జోలె పట్టుకుంటే, ఘంటసాల గారు హార్మోనియం వాయిస్తూ పాడుతూ) పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన పిదప చాలాకాలం వరకు ప్రతీ ఏడు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినం నాడుఘంటసాల గారు తెనాలి వెళ్లి అక్కడ జరిగే హరిజన సేవా సమితి వారి కార్యక్రమాల్లో పాల్గొనేవారు.

ఘంటసాల గారి మాటల్లో చెప్పాలంటే, "సినిమా వ్యక్తి గా ధన సంపాదన చేస్తూ, అశేష ప్రజలను ఆకర్షిస్తూ ఆనందింపజేస్తూ, వారి సన్మానాలు అందుకోవడం మాత్రమే కళాకారుని జీవిత పరమార్ధంగా భావించలేక పోతున్నాను. కళ ఎంత ఉన్నతమైనదైనా కావచ్చును. కళాకారుడు కళను తపస్సుగా భావించవచ్చును. కాని కళాకారుడు ప్రజాసమస్యలకు, జీవితానికి ప్రజల కష్ట నిష్టూరాలకు దూరం కాకూడదు. తన కళ ప్రజాశ్రేయస్సుకి వినియోగింపబడినప్పుడే కళాకారుని జీవితం ధన్యం అవుతుందని నా విశ్వాసం. ఆ కారణం చేతనే దేశమాత పిలుపు ఏ రూపంగా వినవచ్చినా నా సేవలర్పించడానికి సంసిద్ధుడుగా ఉన్నాను." ఈ విధంగా 1942 లో స్వాతంత్ర్య పోరాటం లో 18 నెలల జైలు జీవితం తో ప్రారంభమై స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా వారు స్వర్గస్థులయే వరకూ ఘంటసాల గారు దేశ సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని తనవంతు పాత్రని ఒక దేశ భక్తుడిగా నిర్వర్తించారు అనటంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.

శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించి సినీరంగప్రవేశం చేసి లలితసంగీతానికి ఒక కొత్త ఒరవడిని సృష్టించి, పౌరాణిక చిత్రాలలో పద్యాలుపాడే విధానంలో తనదంటూ ఒకబాణీని ముద్రవేసి కేవలం పండితులే కాకుండా పామరులు కూడా పద్యపఠనం, పద్యశ్రవణంవైపు మొగ్గు చూపేలాచేసి, దాదాపు వందచిత్రాలకు ప్రజాదరణ పొందిన సంగీతాన్ని సమకూర్చి, ఆచంద్రతారార్కం ఉండేలా తన గళమాధుర్యంతో భగవద్గీత శ్లోకాలని తాత్పర్య సహితంగా తెలుగు ప్రజలకి అందించి, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని కఠిన కారాగారశిక్షని అనుభవించి, స్వాతంత్ర్యం వచ్చిన పిదప కూడా దేశానికి విపత్తులు సంభవించినప్పుడు తనవంతు సహాయాన్ని ఒకదేశ పౌరుడిగా, దేశభక్తుడిగా సేవలందించిన ఘంటసాల వెంకటేశ్వరరావు గారికి భారతప్రభుత్వం త్వరలోనే "భారతరత్న" పురస్కారం ఇచ్చి ఆ పురస్కారానికి మరింత వన్నెతెస్తుందని ఆశిద్దాం.

– డాక్టర్. బీ. యన్ .వీ .పార్థసారథి

భిక్షను స్వీకరించడం తప్పు కాదు!

కురుమ జాతి కులవృత్తి భిక్షాటనం, గుణవృత్తి ఒగ్గు వాయిద్యం!

శివునికీ ఆదిభిక్షువు అనే పేరుంది. శైవ సిద్ధాంతపరులైన ఆచార్యులు ఊరూరా బస చేస్తూ, గృహస్థుల యింటికి భిక్షకు వెళ్లేవారు. త్యాగరాజస్వామి సంచారం చేస్తూ, నామసంకీర్తనం చేస్తూ వచ్చిన బియ్యమునే పండించుకుని, శ్రీరామునికి నివేదించి, ప్రసాదంగా భుజించేవారట. అతిథులు కనుక వస్తే, వారికే ముందుగా పెట్టి, పసిపిల్లలకు పెట్టి, శోషించినదే భుజించేవారట. ఇది కొంతమందికి కులాచారమైంది.

కురుమ జాతి యనే ఒక జాతివారు పెద్ద పెద్ద డోళ్లూ తప్పెటలు వాయిస్తూ, నృత్యం చేస్తూ ఆనందిస్తుంటారు. వీర వాద్యాన్ని 'ఒగ్గు' అంటారు. వీరిని 'ఒగ్గు'వారని కూడా పిలుస్తారు. వీరి దైవం శివుడు. మల్లిఖార్జునస్వామి మల్లన్నే వీరి దైవం. అందుకే వీరిలో చాలామందికి మల్లన్నలనీ, వీరశైవులు కాబట్టి చీరన్నలని పేరులుంటూంటాయ్. వీరు గొర్రెలనూ, మేకలనూ పెంచుతూంటారు. అయితే వీరికి లింగధారుల్లా లింగధారణ లేదు. వీరభద్రుణ్ణి పూజిస్తుంటారు.

శివుని వరంతో మల్లన్న కాపుల యింట్లో పుట్టినట్లూ, మల్లన్న రెండవ భార్య రత్నాంగి బ్రాహ్మణ పిల్లయినట్టూ, ఆమె సంతానమే బీరన్న అయినట్టూ, వాళ్లందర్నీ కురుమ జాతిలో బీరన్న వర్గంగా భావిస్తూన్నట్టూ ఓ కథ ఉంది. నాగరికత పెరిగినప్పటికినీ, బీరన్నల్లోని పలుమంది 'కులవృత్తి మేలు గువ్వల చెన్నా' యని పాడుతున్నట్టూ తెలుస్తూంది. ఈ 'జానపదపు నిగ్గును చూపేదే ఒగ్గు.' ●

Lovely Stay at Holy Tirupathi *The Gateway of Lord Balaji*

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams :

జీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

స్పందించే హృదయం, ప్రేమించే మనసు, పనిచేసే చెయ్యి, ఈ మూడు మనకు కావలసినవి.

- స్వామి వివేకానంద

(నాన్నగారి తరువాత పత్రిక బాధ్యతను తీసుకుని అన్ని పేజీలు నేనే రాస్తున్నా, ఈ పేజీకి కాస్త పేరుంది, పైగా నాన్నకు ఈ పేజి అంటే ఇష్టం, కాబట్టి దీనినిలాగే కొనసాగించదలుచుకున్నాను).



మనకు బోలెడు మంది స్టార్లు, పైగా వారికి అడుగులకు మడుగులొత్తేవారు, వారు అడుగేస్తే మాస్, వారి మీద చెయ్యిపడ కుండా బౌన్సర్లు, ఇలా అన్ని భుజ కీర్తులున్న తెలుగు సినిమా హీరోలు... పెసరెట్లు వేసు కుంటూ, పెంపుడు కుక్కలతో ఆడుకుంటూ, మొక్కలు పెంచుకుంటూ, వీడియోలు వేసు కుంటూ వున్న తరుణాన, ఒక విలన్ - ప్రతినాయకుడు చేసిన పనిని చూసి కనీసం అభినందించకపోవడం సిగ్గు చేటు.

అప్పుడెప్పుడో పురాణాలలో కర్ణుడి గురించి విన్నాం, ఇప్పుడితను

అరె

మంచితనం, ధాతృత్వం ఇతనికి వ్యసనంలా పట్టుకున్నాయేవిటి.

ఒకటా రెండా ఎన్నని చెప్పం

అయినా నాకు తెలిసిన కొన్ని మీకు తెలియజేస్తున్నాను.

తెలుగుసినిమాల్లో 'విలన్ పాత్రధారి' కానీ ఆయన తెరపై మాత్రమే విలన్. నిజజీవితంలో అతనే అసలైన హీరో.

తెరపై కనిపించే పెద్ద పెద్ద హీరోల హీరోయిజమంతా ఆ తెరపైనే. నిజజీవితంలో మాత్రం వారంతా జీరోలే.

వారిలో సామాజిక స్పృహ, బాధ్యత ఉన్న వారి సంఖ్య అత్యల్పం. మరి మన హీరోలు ఏం సేవచేసారని ప్రశ్నించవచ్చు.

హీరోలంతా సామూహికంగా ఆంధ్ర-తెలంగాణ సీఎంలను కలసి, తమ స్టుడియోలకు స్థలాలు, సినిమా హాళ్లకు విద్యుత్ రాయితీలు, షూటింగులకు పర్మిషన్లు, సినిమా థియేటర్లకు అనుమతి కోసం వినతిపత్రాలిస్తారు. ఇది చాలదూ.. కళామతల్లికి వారు చేస్తున్న అనిర్వచనీయ సేవలు!

కానీ, సోనూ సూద్ అనే విలన్, క్యారెక్టర్ ఆర్టిస్టు పుట్టింది ఆంధ్రాలో కాదు. తెలంగాణలో కాదు. ఆయన పంజాబీ.

అరుంధతి సినిమాలో పశుపతి పాత్రతో తెలుగు వారికి దగ్గరయి, ఉత్తమ విలన్‌గా నంది పురస్కారం అందుకున్న నటుడు. బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్ సైతం, ఆయన నటన చూసి అసూయపడ్డారు

నటనలోనే కాదు, నిజజీవితంలో కూడా సూద్ సేవలు చూస్తే.. కోట్ల రూపాయలు తీసుకునే హీరోలు, వారి కుటుంబాలు కూడా సిగ్గుతో తల దించుకోవలసిందే.

పూర్వాశ్రమంలో రైల్వేలో కూలీగా పనిచేసిన సూద్.. ఇప్పుడు సమాజానికే సేవాచిహ్నంగా మారారు.

ముంబయిలో తుపాను రాబోతుందని తెలియడంతో, 28 వేల మందిని స్కూళ్లకు తరలించి వారికి కడుపునిండా భోజనం పెట్టిన మానవతావాది సోనూ సూద్.

అసోం నుంచి ముంబయికి బతకడానికి వచ్చిన 200 మందిని, కరోనా వల్ల ముంబయిలో చిక్కుకున్న ఒడిషా, అసోం కూలీలను సొంత ఖర్చుతో బస్సులు ఏర్పాటుచేసి, స్వగ్రామాలకు పంపించిన కరుణామయుడు.

కేరళలో చిక్కుకున్న ఆడపిల్లల కోసం ఏకంగా విమానం ఏర్పాటుచేసి, వారిని ఒడిషాకు పంపించిన ఆపద్బాంధవుడు.

ఆయన సాయానికి ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ చలించి, కృతజ్ఞతలు చెప్పారు.

వలస కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు, సొంత ఖర్చుతో కాల్‌సెంటర్ ఏర్పాటుచేశారు.

మహారాష్ట్రలో చిక్కుకున్న తెలంగాణ వాసులకు.. నటి, ఎంపి నవనీత్‌కౌర్‌తో కలసి రెండు బస్సులు ఏర్పాటుచేసిన గొప్ప వ్యక్తి.

తాజాగా వరంగల్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని, కూరగాయలు అమ్ముతోందన్న వార్త తెలిసి చలించిన సోనూ, ఆమె నెంబరు తీసుకుని, సాయం చేసే పనిలో ఉన్నారు.

కరోనా బాధితులకు చికిత్సలందించే డాక్టర్లను, వారి అపార్టుమెంట్లకు రానీయకుండా అడ్డుకుంటున్న ఈ అమానవీయ కాలంలో... వారి కోసం తన సొంత హోటల్‌నే, ఇచ్చేసిన దయార్ద్ర హృదయుడి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయన దానంలో ప్రచారం లేదు.

తాజాగా.. మదనపల్లెలో ఓ చిన్న టీ కొట్టు యజమాని. తనకున్న కొద్దిపాటి పొలం దున్నేందుకు, ఎద్దులు లేక తన ఇద్దరి కూతర్లనే కాడెద్దులుగా మార్చి, వ్యవసాయం చేస్తున్న దయనీయ దృశ్యాన్ని, టీవీ9 కథనంగా మలిచి ప్రసారం చేసింది.

అంతకుముందు, తమ దుస్థితి వివరిస్తూ, ఆ అమ్మాయిలు ఓ వీడియోను యూట్యూబ్‌లో పెట్టారు.

ఆ విషయం తెలిసిన సోనూ సూద్.. 'మీరు చదువుకోండి. రేపటికల్లా మీకు కాడెద్దులు మీ గుమ్మం ముందుంటాయి' అని ట్వీట్ చేశారు.

తర్వాత మళ్లీ ఆయనే. ఎద్దులు కాదు. మీ కుటుంబానికి ట్రాక్టరే కావాలి. సాయంత్రానికల్లా మీ పొలంలో ట్రాక్టరు ఉంటుంది' అని ట్వీట్ చేశారు.

అన్నట్లుగానే సాయంత్రానికల్లా, 8 లక్షల ఖరీదయిన ట్రాక్టర్ పంపించి, ఔదార్యం చాటుకున్న మహామనీషి సోనూ సూద్.

ఒక పంజాబీ వ్యక్తి, తెలుగువారితో ఏమాత్రం సంబంధం లేని ఓ నటుడు, ఇన్ని మానవీయ కార్యక్రమాలు చేపడుతుంటే.

తెలుగు ప్రజలు కొనే టిక్కెట్లతో వందల కోట్లకు పడగలెత్తిన, మన హీరోలు మాత్రం సెల్ఫీలు దిగి, కాలక్షేపం చేయడాన్ని ఏమనాలి?

ఏం.. వారికి మాత్రం సామాజిక బాధ్యత లేదా? వారూ ఒకప్పుడు వేషాలు లేక పస్తులున్న వారే కదా?

స్టుడియోలకు స్థలాలు, భూములు, సినిమా హాళ్లు, మాల్స్ కొనుగోలుపై ఉన్న శ్రద్ధ.. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న, ఇలాంటి సమస్యలపై పది శాతం కూడా చూపరేం?

చాలా మందికి ఇలాంటి ప్రశ్నలు మింగుడు పడకపోవచ్చు.

ఏం? సంపాదిస్తే పెట్టాలని రూలుందా? అని కొందరు అడగవచ్చు.

ఎస్.. ఇది మిగిలిన వారికి వర్తించకపోవచ్చు. సాధారణ ఉద్యోగులు, వ్యాపారులకు అది వర్తించకపోవచ్చు.

కానీ, జనం సొమ్ముతో కొనే టికెట్ల వల్లే.. సమాజంలో ఒక స్థానం సంపాదించుకున్న హీరోలకు మాత్రం, ఆ ప్రశ్నలు కచ్చితంగా వర్తిస్తాయి. అంతే!

ఇప్పటికైనా పిచ్చిగా అభిమానించే అభిమానులు వారిని హీరోలుగా భావించి మీ విలువైన సమయాన్ని వృథా చేయకుండా మీ వ్యక్తిగత అభివృద్ధికి ఆలోచించండి. సమయం దొరికితే సోనుసూద్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని తద్వారా సమాజానికి తోడ్పడి నిజమైన హీరోలు అనిపించుకోండి.

❖ ❖ ❖

కొండలరావుగారికి అంజలి ఘటిస్తూ...

ప్రముఖ రంగస్థల, సినీ నటులు, పత్రికా సంపాదకులు, నాటక రచయిత, దర్శకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ రావికొండలరావు గారిని తెలియని సినీప్రియులు వుండరు. వారు పుట్టింది గోదావరి తీరంలో... పెరిగింది నాగావళి ఒడ్డున ....ఎదిగింది బంగాళాఖాతపు ఇసుక తిన్నెలమీద.... ఒడ్డున ఒడిగింది మంజీర నాద సరసుల సాంగత్యంలో. వారిని కదిలిస్తేనే పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తారు....హ్యూమరసాన్ని పంచుతారు. మనకు అందని తీరాలకు పయనం సాగించిన . .... కొండలరావుగారికి అంజలి ఘటిస్తూ...)

కనుమరుయిగైన పాత బంగారం

అతడొక అక్షర శిల్పి. అక్షరాలా తెలుగు మేష్టారు. "రావి"చెట్టు కొమ్మలకున్నన్ని ప్రతిభా విశేషాలు ఆయన సొంతం. "కొండ"కు వున్నంత సాహితీ సంపద ఆయనకు ఆదర్శం. తొలి తెలుగు టాకీ విడుదలైన వారానికే సామర్లకోటలో వుదయించిన ఈ అక్షరశిల్పి రచనాశిల్పం లోని కథ, నాటకం, వ్యాసం, వార్త, గల్పిక, చిత్రానువాదం వంటి అన్ని కోణాలనూ స్పృశించిన కృషీవలుడు. అతడు కదలని రంగస్థలంపై కదిలే మందానిలం. నాగావళి నుంచి మొదలైన ఆయన ప్రస్థానం చెన్నపట్టణ సముద్రపు అంచులను తాకి బహుముఖీనంగా ప్రవహించి, మంజీర ఒడ్డున సేద తీరేందుకు భాగ్యనగరం చేరుకుంది. సేదతీరటం ఇష్టంలేని ఆయన మనోనేత్రం నటరాజ పదమంజీరార్చనాన్ని, వాగ్దేవీ ప్రసాదిత సాహిత్య జీవధారను నవరస హృదయంతో కొనసాగించమని ఆదేశించింది. సహస్ర చంద్రదర్శనాన్ని దాటిన వయసులోనూ "హ్యూమరథం" మీద పయనాన్ని సాగిస్తూ, తొణికిసలాడే వ్యంగ్య బాణాలను సంధిస్తూ, హ్యూమరసాన్ని పంచుతున్న ఈ మహర్షి 11, ఫిబ్రవరి 1932న జన్మించి, నేటివరకు సినీ జీవితానికి అంకితమై, 88 సంవత్సరాల పరిపూర్ణ జీవితాన్ని గడిపి ఈరోజు (28-07-2020) హైయదరాబాద్ వివేకానంద ఆసుపత్రిలో గుండెపోటుతో స్వర్గస్తులైన ఆ సంపాదక దశరథుని గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం...

చెన్నపట్నం

ప్రఖ్యాత దర్శక నిర్మాత యల్వి. ప్రసాద్, ప్రముఖ హాస్యనటులు రేలంగి వెంకట్రామయ్య వంటి సినీ దిగ్గజాలు సినిమాల్లో చేరాలని ఇంట్లో చెప్పకుండా రైలెక్కినట్లే, కొండలరావు కూడా తన పదహారవ యేటనే ఓ మిత్రుని వద్ద ఇరవై రూపాయలు పుచ్చుకొని చెన్నపట్నం వెళ్ళే రైలెక్కేశారు. అక్కడకు వెళ్ళాక బ్రతుకెంత దుర్భరమో తెలిసింది. ఆ మహానగరంలో బస్సెక్కడానికి కూడా డబ్బులు చాలక రోడ్లవెంట నడిచారు. అర్థాకలితో యెన్నో అవస్థలు పడ్డారు. గాయకుడిగా నైనా నిలదొక్కుకోవాలని ప్రయత్నించారు. అలా కొన్ని ఘంటసాల పాటలకు కోరస్ పాడారు. ఆ సమయంలోనే ప్రతిష్టాత్మక 'భారతి" మాసపత్రికలో కొండలరావు నాటిక "కుక్కపిల్ల దొరికింది" ప్రచురితమైంది. దానితో "ఆనందవాణి" పత్రికలో సహాయకుడిగా చోటు దొరికింది. కానీ జీతాలు ఇవ్వని కారణంగా తప్పుకోవలసి వచ్చింది. అంతకుముందు హైదరాబాదులో జరిగిన నాటకపోటీలలో నటరాజ కళా సమితి తరపున ప్రదర్శించిన "కాళరాత్రి" నాటకానికి బహుమతి వచ్చినప్పుడు, ప్రఖ్యాత సినీ రచయిత డి.వి. నరసరాజుతో పరిచయమైంది. ఆ పరిచయాన్ని



గుర్తు చేస్తూ కొండరావు నరసరాజును కలిశారు. అతని సహకారంతో పొన్నలూరి బ్రదర్స్ నిర్మాణ సంస్థలో కథా విభాగంలో చేరారు. వారు నిర్మించిన "శోభ" చిత్రానికి సహాయ దర్శకులుగా వ్యవహరించడమే కాకుండా డాక్టరుగా ఒక చిన్న వేషం కూడా వేశారు. విఖ్యాత దర్శకులు కమలాకర కామేశ్వరరావు తో పరిచయమై దర్శకత్వ విభాగంలో మెళకువలు నేర్చుకున్నారు. బి.యన్. రెడ్డి వద్ద వుంటూ దర్శకుడంటే యెలా ఉండాలో ఆకళింపు చేసుకున్నారు. సముద్రాల రాఘవాచార్య, మల్లాది రామకృష్ణశాస్త్రి, పింగళి నాగేంద్రరావు, ఆరుద్ర వంటి సాహితీ స్రష్టలకు సన్నిహితంగా మెలగుతూ సాహిత్య క్రమశిక్షణ అలవరచుకున్నారు. తరచూ పానగల్ పార్కులో వారు నిర్వహించే సాహిత్య గోష్టి లో శ్రోతగా పాల్గొనేవారు. కొండలరావు తొలి కథ "దైవేచ్ఛ" యువ మాస పత్రికలో అచ్చయింది. అయన రచించిన "నాలుగిళ్ళ చావిడి", "ప్రొఫెసర్ పరబ్రహ్మం", "పట్టాలు తప్పిన బండి", "ఉరిశిక్ష" నాటకాలు దేశవ్యాప్తంగా అనేకసార్లు ప్రదర్శనకు నోచుకున్నాయి.

రచనా విశిష్టత

అరవయ్యో దశాబ్దం కుర్రకారు ప్రేమకథల కాలంగా పరిగణించేవారు. కాలానుగుణంగా కొండలరావు కూడా కొన్ని రసగుళికలవంటి ప్రేమ కథలు రాశారు. మనుషుల మనస్తత్వాలను పసిగట్టి, వాటిని విశ్లేషించి, హాస్యాన్ని జోడిస్తూ కొండలరావు రాసిన కథలు రాశిలో కొన్నే అయినా వాసికెక్కినవిగా గుర్తింపు పొందాయి. "రామ్మూర్తి పెళ్లయింది", "చంద్రశేఖరుని కథ", "ఆత్మహత్య", "సుబ్బారావు-సూర్యకాంతి" మొదలైనవి కొండలరావు కలం పండించిన కుర్రకారు ప్రేమకథలే. . ఇలా కొండలరావు అటు ప్రేమనీ ఇటు విషాదాన్నీ తన కథలలో అలవోకగా చిత్రీకరించారు. ఇక నాటికల విషయానికొస్తే "రాయి భారం", "కుక్కపిల్ల దొరికింది", "అంతరాయానికి చింతిస్తున్నాం", "చుట్టం కొంప ముంచాడు", "కథ కంచికి", "మా ఇల్లు అద్దెకిస్తాం" వేటికవే ప్రత్యేకం. సినిమా నేపథ్యంలో రచించిన "బ్లాక్ అండ్ వైట్" నవలకు కొండలరావు ప్రభుత్వ నంది బహుమతి అందుకున్నారు. గురజాడ వారి ప్రసిద్ధనాటకం "కన్యాశుల్కం"ను రచనలో వున్నవిధంగానే దూరదర్శన్

వారికి టెలివిజన్ సీరియల్ గా తీసి పెట్టారు. ఈ సీరియల్ అనేకసార్లు ప్రసారానికి నోచుకుంది.

సినిమా ప్రస్థానం

కమలాకర కామేశ్వరరావుకు సహాయకుడుగా "నర్తనశాల" సినిమాకు పనిచేస్తున్నప్పుడు, ఉత్తర కుమారుని పాత్రకు సముద్రాల రాఘవాచార్య సమకూర్చిన సన్నివేశాలు, సంభాషణలు పేలవంగా వున్నాయని, భావించి కొండలరావును రాయమని కామేశ్వరరావు ఆదేశించారు. భయపడుతూనే ఆ సన్నివేశాలకు కొండలరావు కొత్త రూపం కల్పించారు. ఆ రచనను సముద్రాల చూసి "భేషుగ్గా వున్నాయి. అక్షరం కూడా మార్చనక్కరలేదు" అని మనసారా మెచ్చుకున్నారు. హాస్య రచనకు కొండలరావు వేసిన తొలి అడుగు అదే! 1964లో ముళ్ళపూడి వెంకట రమణ వీరిని దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుకు పరిచయం చేస్తే "దాగుడుమూతలు" సినిమాలో డాక్టరు వేషమిచ్చి ప్రోత్సహించారు. నిర్మాత, దర్శకుడు పి.పుల్లయ్య నిర్మించిన "ప్రేమించి చూడు" కామెడీ సినిమాకు ముళ్ళపూడి సంభాషణలు రాశారు. అందులో అక్కినేని తండ్రి పాత్రకు ముళ్ళపూడి కొండలరావును సిఫారసు చేసి, పుల్లయ్యవద్దకు పంపారు. ముప్పయ్యో పడిలో దబ్బపండురంగుతో మిసమిసలాడుతున్న కొండలరావు ను చూసి "ఆ రమణకు బుద్ధిలేకపోతే నీకులేదా. నువ్వు నాగేశ్వరరావుకు తండ్రివా. అయాం నాట్ ఎ ఫూల్. ఫస్ట్ గెటవుట్" అన్నారు. కొడవటిగంటి, ప్రతిభాశాస్త్రి నచ్చజెప్పడంతో ఆ మేస్టారి పాత్ర కొండలరావుకు దక్కింది. "సైలెన్స్" అంటూ నవ్వుపుట్టించిన ఆ స్కూలు మేస్టారి పాత్ర ఆ సినిమాలో బాగా పండింది. కొండలరావు నటనా ప్రస్థానానికి మంచి బ్రేక్ ఇచ్చింది. ఇక సినిమా వేషాలకోసం ఆయన వెనక్కు చూసుకోలేదు. యన్టీఆర్ సొంత సినిమా "వరకట్నం" లో రాజనాల వెంటవుండే భట్టుమూర్తి అనే భట్రాజు పాత్రలో "మహాప్రభో" అంటూ ఒదిగి పోయారు. ఇక "బ్రహ్మచారి" "నిర్దోషి" సినిమాలలో డాక్టరు పాత్ర దేనికదే ప్రత్యేకం. పాత్రల స్వభావాన్నిబట్టి డైలాగు మాడ్యులేషన్ మార్చుకుంటూ, నిర్మాత దర్శకుల "ఇగో" దెబ్బతినకుండా ముందస్తు అనుమతితో సరికొత్త ప్రయోగాలు చేసి "శభాష్" అనిపించుకున్నారు. అందుకే కొండలరావు నటించిన పాత్రలు చిన్నవే అయినా యెంతో సహజంగా ఉండేవి. ఆరుద్రకు కొండలరావు అంటే అభిమానం. తన షష్టిపూర్తి సంచికకు కొండలరావు సంపాదకత్వం వహించారు. అందులో ఆరుద్ర కొండలరావు చేత "తెలుగు మేస్టారి ఇంటర్వ్యూ" రాయించి షష్టిపూర్తి వుత్సవంలో ఆయనచేతే చదివించారు.

రాధా కల్యాణం

కొండలరావు సినిమాల్లో సహాయ దర్శకునిగా వున్నప్పుడు రాధాకుమారి తండ్రి "మా అమ్మాయికి సినిమాల్లో నటించాలని వుంది. యేమైనా వేషాలుంటే యిప్పించ"మని కొండలరావుకు ఉత్తరాలు రాసేవారు. ఆమె మద్రాసు వచ్చాక వేషాలకోసం, డబ్బింగ్ కోసం కొండలరావు ఆమెను వెంటబెట్టుకెళుతుండే వారు. అలా ఇద్దరూ తిరగడం చూసి ఇద్దరిమధ్య ప్రేమాయణం వుందేమో అని అనుకునేవాళ్లు. వాళ్ళది ప్రేమనాటకం కాదు. నాటకమే ప్రేమ. తర్వాత ముళ్ళపూడి సలహాతో ఇద్దరూ పెళ్ళిచేసుకున్నారు. అలా నాటకమే ఇద్దరినీ కలిపింది.

వి(జయ)చిత్ర అనుబంధం

"ఆంధ్రజ్యోతి" దినపత్రికలో ప్రతి శుక్రవారం వెలువడే సినిమా పేజీ రాస్తున్నప్పుడు కొడవటిగంటి కుటుంబరావు ద్వారా చందమామ ఆఫీసులో నాగిరెడ్డి–చక్రపాణిలతో పరిచయం కావడం "విజయచిత్ర" సినిమా పత్రికకు సహాయ దర్శకునిగా పనిచేసే అవకాశాన్ని కల్పించింది. 150 రూపాయల జీతంతో ఆఫీసులో చేరారు. జూలై నెల 1966 లో ఆఫ్ సెట్ ప్రింటు తో "విజయచిత్ర" తొలి కాపీ విడుదలైంది. తొలి సంచికకు సంపాదకీయం రాస్తూ "విజయచిత్ర ఉన్న మంచినే చెబుతుంది. ఉన్నా చెడు చెప్పదు. ఆహ్లాదంతో పాటు కాస్త విజ్ఞానం కూడా కలగజేయడం విజయచిత్ర లక్ష్యం" అంటూ పత్రిక లక్ష్యాన్ని ముందే తెలియజేశారు. ఇదే పత్రికను తమిళంలో "బొమ్మై" పేరుతో సమాంతరంగా ప్రచురించేవారు. సినిమాలలో నటించేందుకు నాగిరెడ్డి–చక్రపాణిలు గాని, నాగిరెడ్డి తనయుడు విశ్వనాథరెడ్డి(సంపాదకుడు) గాని అభ్యంతర పెట్టలేదు. సకాలానికి పత్రిక విడుదలయ్యేలా చూడమని మాత్రమే సలహా ఇచ్చారు. విజయా సంస్థ వారు కొండలరావును తమ కుటుంబ సభ్యునిగానే గౌరవించి మంచి సదుపాయాలు సమకూర్చారు. అలా ఇరవయ్యారేళ్ళు "విజయచిత్ర" కు కొండలరావు అంకితమైపోయారు. "నాగావళి నుంచి మంజీర వరకు" పేరుతో తన జీవిత అనుభవాలను పుస్తకంగా ప్రచురించారు. "మల్లీశ్వరి', "మాయాబజార్" సినీ నవలలు ప్రచురించారు. "నాగయ్య ఆత్మకథ" కూడా కొండలరావు చలవే. అజో–విభో–కందాళం ఫౌండేషన్ వారు ఈ ప్రతిభామూర్తికి "జీవితకాల సాధన" పురస్కారం అందించి గౌరవించారు. ప్రస్తుతం ఆరేళ్ళనుంచి ఈనాడు గ్రూపు వారి "సితార" పత్రికలో "పాతబంగారం" శీర్షికను కొండలరావు నిర్వహిస్తున్నారు. ప్రతివారం వస్తున్న ఈ శీర్షికకు మంచి స్పందన వుంది. ఇంతటి బహుముఖ ప్రజ్ఞాశాలికి "పద్మ" అవార్డులు దూరంగా ఉండడంలో ఆశ్చర్యమేముంది? రంగస్థలం పైనా, వెండితెర పైనా పువ్వులను కురిపించిన నవ్వుల పారిజాతం కొండలరావు. ఆయన పొగడ్తలకు అందని మహాజ్ఞాని. తాత్విక సమదర్శి.

–ఆచారం షణ్ముఖాచారి

❖ ❖ ❖

సమాజ సేవకుడు డాక్టర్ సి.మోహన్‌రెడ్డి ఇక లేరు

వైద్య వృత్తిలో తనకంటూ గుర్తింపు సంపాదించుకుని పేదలకు సేవలందించిన డాక్టర్ సి.మోహన్‌రెడ్డి (84) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెన్నైలోని తెలుగువారిలో విషాదాన్ని నింపింది. చెన్నై విల్లివాక్కంలో స్థిరపడిన డాక్టర్ సి.మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం మండలం, పెనుబల్లి గ్రామంలో 1936లో జన్మించారు. ఆయన అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు సిఎంకె. రెడ్డికి అన్నగారు. గూడూరులో ప్రాథమిక విద్యను, ఇంటర్మీడియట్‌ను చెన్నైలోని పాతచాకలిపేటలోని సర్ త్యాగరాయ కాలేజీలో చదువుకున్నారు. కీల్పాక్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. రైల్వేలో కొంతకాలం డాక్టర్‌గా సేవలు అందించి, 1968లో మోహన్ నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారు. చాలామందికి ఉచితంగా వైద్యసేవలందించారు. విల్లివాక్కం పరిసర ప్రాంతాల్లో హిందూ, క్రిష్టియన్ ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయం చేశారు.

సేవాగుణం కలిగిన డాక్టర్

మోహన్‌రెడ్డి తుది శ్వాస విడిచే వరకు వైద్య కన్సల్టేషన్ ఫీజు రూ. 10 మాత్రమే తీసుకునేవారు. శ్రీకనకదుర్గ తెలుగు విద్యా సంస్థలకు ఉపాధ్యక్షుడు, కరస్పాండెంట్‌గా, అఖిల భారత తెలుగు సమాఖ్యకు ప్రధాన పోషకుడిగా, మోహన్ గార్డెన్స్, మోహన్ టవర్స్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. తెలుగు భాషా వికాసానికి కృషి చేశారు.

అతులిత పుష్ప పల్లవ ఫలాన్విత
భూరుహ భూరివల్లరీ
- మన మాతృభాష ఔన్నత్యం అభివ్యక్తీకరించడం,
ప్రతి ఉషస్సున లేవగానే
పాఠకులపై భారం వేయరాదని,
ఆరాధించడమనే తపనం, తపస్సు!
అర్థ, వృద్ధ భారాన్ని మోస్తూనే

శ్రీ వేంకటేశ చరణౌ చరణం ప్రపద్యే।

307 నెలలుగా
307 సంచికలను

ప్రముఖాంధ్ర

- వెలువరించ కలిగిదందంటే ఏడుకొండల తేడు కృప! వాగ్దేవి యిచ్చిన శక్తి!

'ప్రముఖాంధ్ర' వెబ్ ఎడిషన్ చూచినవారు
పాత పత్రికలను చూచినవారూ 'ప్రముఖాంధ్ర' కోరుతున్నారు.
కోరినవారందరికీ పంపాలనే ఉన్నది.
ధనసంపత్తి కలవారూ, మన సంపత్తి కలవారూ
ప్రముఖాంధ్ర నిధికి యధోచితంగా సహకరించండి.
రు.10000లు మించి పంపించిన ప్రదాతల పేర్లను
వారి ఫోటోలతో ప్రచురిస్తాం.
(ఉడతా భక్తిగా చిన్న విరాళములనూ పంపవచ్చు)

గోటేటి శ్రీరామారావు
స్థాపక సంపాదకుడు

చిరునామా:
16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 600 033.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com

Date of Publication - 3rd of every month
PRAMUKHANDHRA
July - August 2020

REGN. No. TN/CC(S)DN/177/18-20
Licensed to Post without Prepayment. WPP No. TN/PMG(CCR)WPP-656/15-17
Registered with Registrar of Newspapers for India RNI No. 67369/97